# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 23, జనవరి 2026 | 16 పేజీలు





2వ పేజీలో...

## గోవు బిడ్డపై కరుణ..

ఖాకీ హృదయాన్ని చూపించిన సీఐ

పోలీస్ స్టేషన్‌లో మానవీయ దృశ్యం

గోవు పిల్లను ముద్దాడిన సీఐ నాగరాజు

'ఖాకీ అంటే కఠినత మాత్రమే కాదు' అనిపించిన క్షణం

భద్రాచలం , ప్రభాతవార్త




2వ పేజీలో...

## అశ్వారావుపేట ఆధునీకీకరణ

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15కోట్లు

మరిన్ని నిధులకోసం ప్రతిపాదనలు

పారిశుధ్యానికి పెద్దపీట

ఇంటిపన్ను ఎసెస్‌మెంట్ అనివార్యం

దొంతికుంట పార్క్

సమర్ధవంత నిర్వహణకు ప్రణాళిక

కొత్త మున్సిపాలిటీలో సవాళ్ళెన్నో

అన్నింటినీ అధిగమిస్తాం

ఎన్నికలకు సర్వం సిద్ధం

పేట మున్సిపాలిటీ ఛైర్మెన్ నాగరాజు

అశ్వారావుపేట/ప్రభాత వార్త

కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కమీషనర్ బి.నాగరాజు అన్నారు. తనను కలిసిన ప్రభాతవార్తతో ఆయన గురువారం ప్రత్యేకంగా మాట్లాడుతూ.,ఇప్పటిదాకా ఉన్న పరిస్థితికి భిన్నంగా ఆదాయ మార్గాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రస్తుతానికి ప్రాధమిక మౌలిక సదుపాయాల కల్పనకు సర్కార్ రూ.15కోట్లు మంజూరు ఇవ్వగా.,ఇందులో రూ.7కోట్లను అధునాతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి ఖర్చు చేస్తున్నామని, శానిటేషన్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, అక్కౌంట్స్, ఈ ఐదు విభాగాలకు విడివిడి కార్యాలయాల నిర్మాణం ఉంటుందన్నారు. దీంతోపాటే ప్రధానంగా ఛైర్మెన్ ఛాంబర్, సమావేశ మందిరం వంటి వసతులు అనివార్యమన్నారు. తెలంగాణాకు చివరి పట్టణమైనందున అటు ఆంధ్రా తదితర ఈశాన్య రాష్ట్రాలనుంచి ఇటుగా ప్రయాణించే ప్రతీవారికీ అందంగా కనిపించేలా ఈ కార్యాలయాన్ని డిజైన్ చేసినట్లు నాగరాజు



2వ పేజీలో...

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో.. లంచాల సామ్రాజ్యం

ఖదీర్ అరెస్టుతో కదిలిన భద్రాచలం.. ఏసీబీ ఉక్కుపాదం!

ఫోన్‌పే లంచాలు.. ప్రైవేట్ మధ్యవర్తులే అసలు 'బ్రోకర్లు'!

సర్టిఫైడ్ కాపీ నుంచి రిజిస్ట్రేషన్ వరకూ రేట్ల పట్టి!

మూడో ఏసీబీ కేసు.. భద్రాచలంలో అవినీతి ఎంత లోతు?

భద్రాచలం, ప్రభాతవార్త :

## 'బొగ్గు గని'లో రాజకీయ సెగలు!




ఇల్లందు పురపోరు

గులాబీ వర్సెస్ హస్తం: మున్సిపాలిటీలో ముందస్తు యుద్ధం

వార్డుల్లో ఎమ్మెల్యే కనకయ్య పర్యటన.. ప్రచారం పూర్తి చేసిన హరిప్రియ నాయక్!

'బీసీ మహిళ' రిజర్వేషన్‌తో రేసులోకి కొత్త ముఖాలు

టికెట్ కోసం కాంగ్రెస్‌లో భారీ క్యూ!

2వ పేజీలో...

ఇల్లందు, ప్రభాతవార్త : ఇల్లందు మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం సెకన్ల వ్యవధిలో మారిపోతోంది. మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. చైర్మన్ పదవిని బీసీ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్లు ఖరారు కావడంతో, సమీకరణాలన్నీ ఒక్కసారిగా మారిపోయాయి. పట్టణంలోని 24 వార్డుల్లో గెలుపు గుర్రాల కోసం పార్టీ అధిష్టానాలు వేట మొదలుపెట్టాయి.



2వ పేజీలో...

## మున్నేరు-పాలేరు లింక్ కెనాల్‌పై నీలి మబ్బులు!

తమ భూములను ఇవ్వమని సవాల్ విసిరుతున్న గిరిజన రైతులు

గిరిజన చట్టాలను ఉల్లంఘించారని మండిపడుతున్న ఆ ప్రాంత ప్రజలు

గార్ల ప్రాంతంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన అఖిలపక్ష నాయకులు

162 కోట్ల ప్రాజెక్టు.. 350 ఎకరాల గిరిజన భూములు బలి?

నీళ్లు ఎక్కడికి? మున్నేరు రైతుల వాటా త్యాగమా - లింకు కెనాల్ లాజిక్‌పై సందేహాలు

లాభాలకన్నా లెక్కలు ఎక్కువ.. మున్నేరు-పాలేరు ప్రాజెక్టు ముందుకు సాగేదెట్లా?

సీఎం శంకుస్థాపన చేసిన వెంటనే ప్రారంభమైన వివాదం

**ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం : ప్రతి ఏడాది మున్నేరు ద్వారా సముద్రంలో కలుస్తున్న వృధాజాలాలను పాలేరు జలాశయానికి తరలించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 162.57 కోట్లతో నిర్మించ తలపెట్టిన మున్నేరు పాలేరు లింకు కెనాల్ పథక నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 18వ తేదీన శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ పథకానికి సంబంధించి పనులు ప్రారంభించక ముందే వివాదం తలెత్తింది. వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని తరలించడం ద్వారా ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ ఆయకట్టుకు, సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలకు సాగునీటిని తాగునీటిని అందించవచ్చు అనేది ప్రభుత్వ ఉద్దేశం. కానీ ఇది కాస్త వివాదంగా మారింది.**

ఆ పథకానికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ పనులకు ఆ ప్రాంత ప్రజలు అడ్డుపడుతుండటంతో ఈ పథకం ముందుకు సాగేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతుల ప్రయోజనాలు కాలదన్ని ప్రాజెక్టును ఎలా నిర్మిస్తారు అనేది ప్రశ్నార్థకంగా మారింది...

**భూసేకరణ జరిగేనా?**

మహబూబాద్ జిల్లాలోని గార్ల మండలం ముల్కనూరు గ్రామం వద్ద ఉన్న చెక్ డాం నుండి నీటిని తరలించేలా ఈ పథకాన్ని రూపొందించారు. అక్కడినుండి 9.6 కిలోమీటర్ల పొడవున గ్రావిటీ కాలువల ద్వారా నీటిని తరలించి సీతారామయ్య ఎత్తిపోతల పథకం నుండి పాలేరు జలాశయానికి మున్నేరు జలాలను తరలించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును

# మున్నేరు పాలేరు లింకు కెనాల్‌పై నీలి మబ్బులు!!

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మించతలపెట్టారు. దీని ద్వారా ఖమ్మం, సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలోని 1.38 లక్షల ఎకరాలకు నీటిని స్థిరీకించడంతోపాటు పాలేరు రిజర్వాయర్ ఎగువ భాగంలోని 40 వేల ఎకరాల ఎన్ఎస్పిఐకట్టుకు భరోసా ఉడనుంది. అదేవిధంగా భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా 76,38 ఎకరాల ఆయకట్టుకు అదనంగా నీరు అందనుంది. దీంతోపాటు సూర్యాపేట జిల్లాలోని మోతే ఎత్తిపోతల పథకం కింద ఉన్న 46,712 ఎకరాల ఆయకట్టుకు నీరు అందడంతో పాటు పాలేరు రిజర్వాయర్ ఐడల్ ప్లాంట్లో రెండు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉండేలా ఈ పథకాన్ని రూపొందించారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 162 కోట్లను కేటాయించింది ఇక్కడే వివాదం ఆరంభమైంది.

ఇప్పటికే నాగార్జునసాగర్ ఎడమ కాలవ కిందనున్న ఆయకట్టుకు రెండు పంటలకు సరిపడా నీళ్లు పారుతున్నాయని అయినప్పటికీ తెస్తా చట్టాన్ని ఉల్లంఘించి ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని హక్కులను ఎలా కాల రాస్తారని గార్ల బయ్యారం మండలంలోని ప్రజలు మున్నేరు పాలేరు లింకు కెనాలను వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కొరకు గార్ల మండలంలో 9.5 కిలోమీటర్ల పొడవునా భారీ కాలువలు తవనున్నారని ఈ కాలువ కింద చిన్న సన్న కారు పేద గిరిజనులకు సంబంధించి 350 ఎకరాల సాగు భూమిని కోల్పోవాల్సి వస్తుందని ఆ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. ఇల్లందు, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం నియోజక వర్గంలో 60 వేల ఎకరాలకు సాగునీరు అందరం తో పాటు ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు అందుతుందని ఆ ప్రాజెక్టును పూర్తి చేయకుండా గత పాలకులు నిరక్ష్యం చేశారని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. వైయస్సార్ ప్రభుత్వం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 2009 జూన్ 24న 131.67 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవో నెంబర్ 1076 ను విడుదల చేసిందని అయినప్పటికీ మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి సీఎం కేసీఆర్ మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాన్ని సీతారామ ప్రాజెక్టు ఆయకట్టులో కలుపుతూ నిర్ణయం తీసుకున్నారని అయినప్పటికీ వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టును బలి పశువు చేశారని వారు పేర్కొంటున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రీడిజన్ పేరుతో చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇది సరైనది కాదని వారు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

**లింకు కెనాల్ ప్రధాన అభ్యంతరాలు**

ఐదో షెడ్యూల్ పరిధిలోకి వచ్చే గార్ల మండలం ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి లేకుండా మున్నేరు పాలేరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమని పెస చట్టం ప్రకారం గ్రామసభల ముందస్తు అనుమతి తప్పనిసరి అయినప్పటికీ దీనిని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆ ప్రాంత అఖిలపక్ష నాయకులు పేర్కొంటున్నారు. అదేవిధంగా మున్నేరు పరివాహక ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించకుండా పది టీఎంసీల నీటిని తరలించడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని అంటున్నారు. ఇన్ని అభ్యంతరాల మధ్యన ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎలా ముందుకు వెళ్తుందో భూసేకరణకు ఉన్న అడ్డంకులు ఎలా తొలుగుతాయో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖమ్మం సూర్యాపేట మహబూబాద్ జిల్లాల రైతులకు ప్రజలకు ఈ లింకు కెనాల్ ద్వారా ప్రయోజనం చేకూరుతుందని అనుకునే సమయంలోనే గార్ల తదితర ప్రాంతాల ప్రజలను ప్రజలు తమ భూములను ఇవ్వమని నిరసనలను తెలుపుతున్నారు . ఇది ఎలా ముందుకు వెళ్తుందో వేచి చూడాల్సిందే...

# రాజకీయ సెగలు

**వార్డుల్లో హోరాహోరీ..**

**ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే!**

ఎన్నికల షెడ్యూల్ రాకముందే క్షేత్రస్థాయిలో ప్రచార పర్వం పతాక స్థాయికి చేరింది. హరిప్రియ దూకుడు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఇప్పటికే 24 వార్డుల్లో సుడిగాలి పర్యటనలు ముగించి, ఓటర్లతో మమేకమయ్యారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ ఎన్నికల సమరానికి సై అంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వయంగా రంగంలోకి దిగారు. వార్డు వార్డుకూ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఓటర్ల ఆశీస్సులు కోరుతున్నారు. అధికార బలం, ప్రజల మద్దతుతో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**చైర్మన్ పీఠం.. 'ఆశావహుల' సందడి!**

చైర్మన్ పదవి 'బీసీ మహిళకు దక్కడంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య పెరిగింది. ప్రధానంగా ఒకరిద్దరి పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, చివరి నిమిషంలో అధిష్ఠానం ఎవరికి అవకాశం ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. మరోవైపు బిఆర్ఎస్ మాత్రం అభ్యర్థుల విషయంలో గోప్యత పాటిస్తూ, సరైన సమయంలో 'మాస్టర్ స్ట్రోక్' ఇచ్చేందుకు సిద్ధమవుతోంది.

**మడత 'బహుజన' అస్త్రం!**

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఈ ఎన్నికల్లో కీలక మలుపుగా మారారు. బహుజనుల పక్షాన నిలబడి 24 వార్డుల్లోనూ పోటీ చేస్తామని ఆయన ప్రకటించడం చర్చనీయాంశమైంది. మడత వెంకట్ గౌడ్ బహుజన నినాదంతో రంగంలోకి దిగడం వల్ల ఓట్ల చీలిక ఎవరికి లాభిస్తుంది, ఎవరికి నష్టం చేస్తుందనే ఆందోళన ప్రధాన పార్టీల్లో మొదలైంది.

**బహుముఖ పోటీ.. ఉత్కంఠ రేపుతున్న 'ఓటరు' తీర్పు!**

కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ప్రధాన సమరం సాగుతున్నప్పటికీ.. బిజెపి, టిడిపి, సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, జనసేన వంటి పార్టీలు సైతం తమ ఉనికిని చాటుకోవాలని చూస్తున్నాయి.ఎవరి ధీమా వారిదే:అధికార పార్టీ గాలి తమకే ఉందనే నమ్మకంలో కాంగ్రెస్..సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి తమను గెలిపిస్తాయని బిఆర్ఎస్..మార్పు కావాలని కోరుకుంటున్న ఓటర్లే మా బలమని ఇతర పార్టీలు..మొత్తానికి ఇల్లందు మున్సిపాలిటీలో ఎవరు 'కింగ్' అవుతారు? చైర్మన్ పీఠంపై కూర్చునే ఆ అదృష్టవంతురాలు ఎవరు? తెలియాలంటే మరికొద్ది రోజులు ఉత్కంఠగా వేచి చూడాల్సిందే!

# అశ్వారావుపేట ఆధునీకీకరణ

వివరించారు. అలానే మరో రూ.5కోట్లతో పట్టణంలోని దొంతికుంట చెర్వు సుందరీకరణ వేగంగా జరుగుతున్నదని, పౌరులంతా సాయం వేళల్లో ఇక్కడ సేదతీరేందుకు అవసరమైన సకల హంగులూ సమకూరుస్తారని, ఈ బాధ్యతను నీటిపారుదల శాఖ చేపట్టినట్లు చెప్పారు. రూ.1 కోటితో పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థానంలో కూరగాయ మార్కెట్ భవన సముదాయం, రూ.1.50లక్షలతో పట్టణంలో సిసి రహదారులు డ్రెయిన్స్ నిర్మిస్తున్నామని ఛైర్మెన్ వివరించారు.

**ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం**

ప్రస్తుతమున్న రూ.2.23 కోట్ల డిమాండ్ నుంచి గరిష్ఠంగా రూ.20 కోట్ల దాకా తీసుకువెళ్ళే సావకాశముందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రాపర్టీ ట్యాక్స్ మీద ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని, తద్వారా రెవెన్యూని పెంచుకోవచ్చన్నారు. ఇప్పుడున్న భవనాల వన్నులపై రీ ఎసెస్‌మెంట్ చేస్తే చాలా లోటుపాట్లు బయటపడతాయని, విస్తీర్ణపు నిష్పత్తిలో పన్నులు విధింపబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల నిజాలు బయటపడాలంటే నిస్పక్షపాత సర్వే చేపట్టేందుకు దృష్టి సారించామన్నారు. ట్రేడ్ లైసెన్స్‌ల జారీ



కూడా ఆదాయానికి ప్రధాన వనరుగా ఉన్నందున, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రక్షాళణ దిశగా అడుగులు వేస్తామని రాజు వెల్లడించారు.

**పారిశుధ్యానికి ప్రాధాన్యత**

మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పురుష వర్కర్లు తక్కువగా ఉండటం దీనికితోడు వాహనాల కొరత వంటి విఘ్నాలున్నప్పటికీ.,ప్రతీ వీధిలో తడి పొడి చెత్తలను విడివిడిగా వదిలేందుకు ఆకుపచ్చ నీలం రంగుల డస్ట్‌బిన్‌లు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. డ్రెయిన్స్ క్లీనింగ్ షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నదని, ఈవిషయంలో ఏవిధమైన ఇబ్బంది లేదన్నారు. ప్రధాన కూడళ్లతో పాటుగా మారుమూలన కూడా మున్సిపల్ వర్కర్లు క్రమం తప్పకుండా ఊడ్చి శుభ్రం చేస్తున్నారని, కాకపోతే వేతనాల చెల్లింపులకు ఆర్థిక సమస్యలున్నప్పటికీ.,అధిగమిస్తామన్నారు.

**ఎన్నికలకు సర్వం సిద్ధం**

త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధమైందని, బ్యాలెట్లు, బాక్సులు, స్టేషనరీ అంతా రెడీ చేశామన్నారు. 22 వార్డులకు గానూ మొత్తం 35 పోలింగ్ కేంద్రాలున్నాయని, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, స్ట్రాంగ్‌రూంలు, కౌంటింగ్ ఇదంతా స్థానికి వ్యవసాయ కళాశాలలోనే జరుగుతుందన్నారు. 7 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారని, అక్కడ తగు భద్రతాచర్యలు తీసుకుంటామని, పోలీస్ అధికారుల సూచనలమేరకే నడుచుకుంటామని నాగరాజు వివరించారు. 84 అభ్యంతరాలు రిపోర్ట్ కాగా పరిష్కరించేశామని, ఓపెన్ జిమ్ తదితర అధునాతన మౌలిక సదుపాయాల కోసం కూడా రూ.20కోట్లకు పైగా అదనపు నిధులకోసం ప్రతిపాదనలున్నాయని, అవన్నీ వస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీకి అగ్రాసనం దొరుకుతుందని, కాకపోతే సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నదని, అయినా ఉన్నవాళ్ళతోనే సమర్ధవంతంగా సమన్వయపరచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు కమీషనర్ నాగరాజు చెబుతూ, తనకు సహకరిస్తున్న సిబ్బందికీ, పట్టణ పౌరులకూ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# గోవు బిడ్డపై కరుణ..

**భద్రాచలం , ప్రభాతవార్త**

ఖాకీ అంటే కేవలం చట్టం, కఠినత, క్రమశిక్షణ మాత్రమే కాదు.. అవసరమైతే కరుణ, మమకారం కూడా అని మరోసారి నిరూపించారు భద్రాచలం సీఐ నాగరాజు. పోలీస్ స్టేషన్ ఆవరణలో చోటుచేసుకున్న ఓ చిన్న సంఘటన, పెద్ద మానవీయ సందేశాన్ని సమాజానికి అందించింది.ఇటీవల అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిని పట్టుకుని, వాహనంలో ఉన్న గోవులను భద్రాచలం పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఉంచి, వాటి సంరక్షణ బాధ్యతను పోలీసులు తీసుకున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి వేళ ఒక గోవు పోలీస్ స్టేషన్ ఆవరణలోనే గోవు పిల్లకు జన్మనివ్వడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేసింది.ఈ దృశ్యాన్ని గమనించిన సీఐ నాగరాజు వెంటనే అక్కడికి వెళ్లి, అప్పుడే పుట్టిన గోవు బిడ్డను హక్కున చేర్చుకొని ముద్దాడారు. అధికార హోదాను పక్కన పెట్టి, ఓ మూగ జీవిపై మమకారాన్ని చూపిన ఈ క్షణం అక్కడున్న వారందరి హృదయాలను దోచుకుంది.ఈ సంఘటనకు సాక్షులైన జంతు ప్రేమికులు తమ మొబైల్ ఫోన్లలో ఈ దృశ్యాన్ని చిత్రీకరించి, ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో షేర్ చేశారు. "ఇదే నిజమైన పోలీస్ సేవ", "భళా సీఐ" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. క్షణాల్లోనే ఈ చిత్రాలు వైరల్ కావడం విశేషం.చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, జీవాల పట్ల కరుణ చూపిన ఈ ఘటన ఖాకీకి మరో మానవీయ కోణాన్ని ఆవిష్కరించింది. సమాజానికి సేవ అంటే కేవలం నేరాల నియంత్రణ మాత్రమే కాదు.. మూగజీవాల పట్ల దయ చూపించడమూ అంతే ముఖ్యమని సీఐ నాగరాజు చర్య స్పష్టంగా తెలియజేసింది.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో లంచాల సామ్రాజ్యం!

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందనే ఆరోపణలకు ఇప్పుడు అధికారిక ముద్ర పడింది. ఇన్చార్జి సబ్ రిజిస్టర్ షేక్ ఖదీర్ అరెస్టుతో ప్రభుత్వ కార్యాలయాల్లో నడుస్తున్న లంచాల మాఫియా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. 'పని కావాలంటే లంచం తప్పనిసరి' అన్న నిబంధన భద్రాచలంలో చట్టంగా అమలవుతోందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి.

గత ఏడాది బూర్గంపహాడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ ఆకస్మిక తనిఖీల్లోనే ఖదీర్ అవినీతి చిట్టా బయటపడినట్టు సమాచారం. అధికారిక ఆదాయానికి మించిన బ్యాంకు లావాదేవీలు, ఫోన్‌పే ట్రాన్సాక్షన్లు ఈ కేసుకు కీలక ఆధారాలుగా మారాయి. నెలల తరబడి సాగిన నిఘా, దర్యాప్తు అనంతరం భద్రాచలం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్దే గురువారం ఖదీర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేయడం సంచలనంగా మారింది.

అయితే ఇది ఒక్క వ్యక్తి కథ కాదు. బూర్గంపాడులో మొదలైన అవినీతి నమూనానే భద్రాచలంలోనూ కొనసాగినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి సమీపంలోని ఓ ప్రైవేట్ ఉద్యోగిని మధ్యవర్తిగా పెట్టుకుని, రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారితో బేరసారాలు, ఫోన్‌పే ద్వారా లంచాల వసూళ్లు.. ఇదంతా ఓ వ్యవస్థగా నడిచిందన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. సర్టిఫైడ్ కాపీ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వరకూ కనీసం రూ.5,000 నుంచి భారీ మొత్తాల వరకూ 'రేట్ల పట్టిక' అమలులో ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఇదంతా జరిగేందుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారన్న ఆరోపణలూ ఉన్నాయి. అధికారుల చేతులు కనిపించకుండా, మధ్యవర్తుల చేతుల మీదుగా



లంచాల వ్యవహారం నడిచిన తీరుపై ఏసీబీ దర్యాప్తు కొనసాగితే మరిన్ని సంచలనాలు బయటపడతాయని బాధితులు చెబుతున్నారు.

గమనార్హమేమిటంటే.. ఇది భద్రాచలంలో మూడవ ఏసీబీ కేసు. అంటే ఈ ప్రాంతంలో అవినీతి ఎంత లోతుగా పాతుకుపోయిందో అర్థమవుతోంది. భూముల లావాదేవీలు, రిజిస్ట్రేషన్ల పేరుతో సామాన్య ప్రజల నుంచి పిండేసిన లంచాలు, అధికారుల జేబుల్లోకి చేరుతున్న తీరు ఇప్పటికైనా ఆగుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే భయపడవద్దు. 1064కి సమాచారం ఇవ్వండి. మీ పనులు ఆగవు.. చట్టబద్ధంగా ఉంటే మరింత వేగంగా పూర్తవుతాయి" అని ఆయన స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ హామీ ఇవ్వడం లంచగొండలకు స్పష్టమైన హెచ్చరికగా మారింది.

**మొత్తంగా చూస్తే..**

భద్రాచలంలో ఏసీబీ దాడులు కేవలం ఒక అధికారిపై చర్య కాదు.ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో పాతుకుపోయిన అవినీతి వ్యవస్థపై యుద్ధానికి నాంది.ఇకైనా అధికారులు మారతారా?ప్రజలు ధైర్యంగా ముందుకు వస్తారా?లేదా.. మరో 'ఖదీర్' కోసం మళ్లీ ఎదురు చూడాల్సిందేనా?

# మందుబాబులకు వినూత్న శిక్ష వేసిన భద్రాచలం న్యాయమూర్తి

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన మందుబాబులకు జరిమానాతో పాటు వినూత్న సామాజిక శిక్షను భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ విధించారు. వివరాలలోకి వెళితే.. భద్రాచలం ట్రాఫిక్, టౌన్ పోలీసులు... వాహన తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 40 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి కోర్ట్ లో ప్రవేశపెట్టగా, ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ అట్టి వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్ లో మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. వీరికి జరిమానా విధించడంతో పాటు కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటించి సామాజిక శిక్ష విధించారు. ప్రథమ శ్రేణి న్యాయమూర్తి విధించిన ఈ సామాజిక శిక్ష ను పర్యావరణవాదులు, పట్టణ ప్రజలు అభినందించారు. గతంలో కూడా న్యాయమూర్తి శివ నాయక్ డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాలు శుభ్ర పరచమని శిక్షలు విధించిన విషయం విదితమే.



# సమ్మెకు సిద్ధం కానున్న ఐటిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేపీసీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** సమ్మెకు సిద్ధంగా ఉండాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమీరెడ్డి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. సారపాక లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13 వ వేతన ఒప్పంద కాలం ఇంకా 2 నెలల్లో పూర్తి కావస్తున్న పెండింగ్ లో వున్న సమస్యల గురించి పలుమార్లు యాజమాన్యానికి మెమొరండం ఇచ్చిన ఇంతవరకు పూర్తి చేయకుండా ఉండడానికి కారణం తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.14 వ వేతన ఒప్పంద చర్చలు జరుగుతున్న సందర్భం లో కాంట్రాక్ట్ కార్మికుల వేతన ఒప్పందం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జెఏసితోజరిపించాలిఅనియాజమాన్యానికి, లేబర్ కమిషనర్ కి పలుమార్లు మెమోరండం ఇచ్చిన వారి నుండి ఎటువంటి స్పందన రాకపోవటం పై కాంట్రాక్ట్ కార్మిక జేఏసీ సమ్మె చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు.కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నీ 14 వ వేతన ఒప్పంద




చర్చలకు పిలవకుండా వేతన ఒప్పందం పూర్తి చేసే ఆలోచనలో యాజమాన్యం వారి నిరక్ష్య ధోరణిని ఎండగడుతూ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల గేట్ మీటింగ్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ పై జరుగుతున్న దోపిడీనీ వివరిస్తూ సమ్మెకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జెఏసికో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, షేక్ యాకుబ్ పాషా, బెల్లంనాగయ్య, జెఏసిసభ్యులుసిగారపుసతీష్, వలిగొండ వీరన్న, కందాల వెంకట్ రెడ్డి, మరి వెంకటరెడ్డి, జెఏసి సభ్యులు, పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎన్నిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం కమిటీ ఎన్నిక గురువారం జరిగింది మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే నభి జె వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడిగా సాయిబాబు సహాయ కార్యదర్శిగా నరేందర్ కోశాధికారిగా గాంధీ లను ఎన్నుకున్నారు గ్రామీణ వైద్యుల సహాయక సంఘ వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకటేశ్వరరావు సూచనలతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వి నాగేశ్వరరావు సలహాదారు లూకా ఎగ్జిక్యూటివ్ యాలాద్రి పలువురు గ్రామీణ



వైద్యులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది శ్రమదానం

**- ఉల్లాసం.. ఉత్సాహంగా శ్రమదానం సహపంక్తి**

**భోజనాలు ఆటపాటలు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** నిత్యం డ్యూటీలతో సతమతమవుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుకొని వస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది మానసిక ఉల్లాసాన్ని పొందేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు సూచనలతో ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు నెలకు ఒక రోజు శ్రమదానాన్ని నిర్వహించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకొని




చిన్నచిన్న ఆటపాటలతో ఉల్లాసంగా గడపాలని సూచనలు చేసిన మేరకు దుమ్ముగూడెం మండలంలోని మూడు పి హెచ్ సి లలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది శ్రమదానాన్ని సహపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం దుమ్ముగూడెం పర్ణశాల పి హెచ్ సి లలో పని చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది గురువారం శ్రమదానాన్ని నిర్వహించారు డాక్టర్ స్థాయి నుండి ఆశా వర్కర్ల వరకు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనాలు చేసి ఆటపాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు జిల్లా క్షయ కుష్టు వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి పి హెచ్ సి లను సందర్శించి సిబ్బందితోపాటు ఆయన కూడా శ్రమదానం చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు రుక్మాకర్ రెడ్డి సుభాష్ రేణుక రెడ్డి పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలోని భూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27వ తేదీన దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ నాయకుడు సోంది మల్లు దొర ఉబ్బ మోహన్ లు పిలుపునిచ్చారు మండలంలో కొంతమంది ఆదివాసి రైతులు తెలంగాణ పట్టా పాస్ పుస్తకాల కొరకు పలు ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి రైతులు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.






# సాయి మందిరానికి భారీ విరాళం రూ.6,20,000

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరానికి గురువారం రూ. 6లక్షల 20 వేలు భారీ విరాళం అందింది. అమెరికాలో ఉంటున్న అబ్బినేని వారి కుటుంబ సభ్యులు( పొట్లూరి శ్రీ వెంకటేశ్వర ప్రసాద్ కుమార్తె మరియు అల్లుడు ) కలిసి భద్రాచలం శ్రీ సాయిబాబా వారి మందిరంలో శాశ్వత అన్నదానం కొరకు విరాళం అందజేశారు. గతంలో వీరి కుటుంబ సభ్యులు 11 లక్షల రూపాయలు శాశ్వత అన్నదానమునకు ఇచ్చి ఉన్నారు. దాత కోరిన ప్రకారం గురువారం అందించిన విరాళం కూడా కలిపి బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ వేసి దానిపై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరం కార్తీకమాసం మూడవ గురువారం శాశ్వత అన్నదానం కొరకు దీనిని వినియోగించమని దాతలు తెలిపారని ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. గత 33 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఒక గురువారం నాడు వీరి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బండారు శ్రీదేవికి సిపిఎం ఘన నివాళి

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించడమే అమరజీవి కామ్రేడ్ బండారు శ్రీదేవి కి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఐద్వా సీనియర్ నాయకులు, మార్క్సిస్టు పార్టీ సీనియర్ సభ్యురాలు అమర జీవి కామ్రేడ్ బండారు శ్రీదేవి 7వ వర్ధంతి సభ ఐద్వా పట్టణ కార్యదర్శి డి. సీతాలక్ష్మి ్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ కామ్రేడ్ బండారు శ్రీదేవి పార్టీ, మహిళా సంఘం ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారిని అన్నారు. శ్రీదేవి సహాయ సహకారాలతో బి బి జి తిలక్ పూర్తి కాలం కార్యకర్తగా పార్టీలో పని చేశారని అన్నారు. భద్రాచలం పట్టణ ప్రజాతంత్ర ఉద్యమానికి ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని మహిళలు అత్యధికమంది ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావటం విశేషమని అన్నారు. నేడు మహిళలపై జరుగుతున్న దాడులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కారణంగా పెరుగుతున్న అసమానతలు పెరుగుతున్న పేదరికం తదితర ప్రజా సమస్యలపై విస్తృతంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని అదే ఆమెకి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ముందుగా శ్రీదేవి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, కుటుంబ సభ్యులు బి బి జి తిలక్, డి లక్ష్మి ్ర, నాదెళ్ల లీలావతి లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సా రెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, 20 వార్డు మెంబర్ ఇరప అనసూయ, పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి యు జ్యోతి, జీవనజ్యోతి, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, కనక శ్రీ, ఎన్. నాగరాజు, కుంజా శ్రీనివాస్, డి రాఘవయ్య, ఎం వి ఎస్ నారాయణ, రామకృష్ణ, ఐద్వా నాయకులు వై. పూర్ణ మరియు కుటుంబ సభ్యులు బండారు వరుణ్ కుమార్ సత్యనారాయణ చిన్న ప్రతాప్ సుందరయ్య లు పాల్గొన్నారు.



# రాముడు కాదు....రాబంధువు.....

- కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిపై రాబంధుల కన్ను...
- గిరిజనుడి పేరుతో యదేచ్ఛగా విక్రయాలు...
- శరవేగంగా నూతన గృహాలు నిర్మాణం చేపడుతున్న వైనం....
- విక్రయాలు అరికట్టాలని రెవిన్యూ అధికారులు వేడుకోలు...



**చంద్రుగొండ, జనవరి 22 ప్రభాతవార్త:**
చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి ఎదేచ్ఛగా అమ్మకాలు జరిగిన ఘటన వెలుగులోనికి వచ్చింది. తుంగారం గ్రామపంచాయతీకి చెందిన వ్యక్తి పేరుకు మాత్రమే శ్రీ రాముడు...ఇతగాడి బుద్ధి మాత్రం రావణాసురుడు బుద్ధికి ఏమాత్రం తీసిపోని విధంగా అదే గ్రామపంచాయతీలో ప్రజలకు పైకి మాత్రం శ్రీరాముడుల నటిస్తూ రాజకీయ నాయకుడిగా ఎదిగి మండల ప్రథమ పౌరుడు స్థానాన్ని తన చేతపట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ గ్రామంలో సరి లేరు నాకెవ్వరు అనేలా శ్రీరాముడు కాస్త రా బంధువుగా మారాడు. అదే గ్రామంలో గిరిజన నేతురుస్వాధీనంలోని తుంగారం నుండి సుజాత నగర్ వెళ్లే రోడ్డు వెంట ఉన్న ప్రభుత్వ భూమిపై తన కన్ను పడింది. దాన్ని ఎలాగైనా కబ్జా చేయాలని పన్నాగం పన్నాడు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం చేపడుతున్న పల్లె ప్రకృతి వనంతో పాటు వైకుంఠ దామం గాను ప్రభుత్వ భూములు అధికారులు గుర్తిస్తున్న క్రమంలో రోడ్డు వెంట ఉన్న ప్రభుత్వ భూములు డంపింగ్ షెడ్ కు స్థలం కేటాయించగా మరికొంత భూమిని జర్పుల తండా గ్రామానికి చెందిన కొందరు ఇండ్లు రైల్వే లైన్ లో నివాసాలు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు కేటాయి ంచగా మిగిలిన భూములను ప్రభుత్వం ఎప్పటికైనా స్వాధీనం చేసుకుంటది అనుకున్న గిరిజనేతరలు అమ్ముకునేందుకు ప్రయత్నించగా తన అధికారాన్ని ప్రదర్తిస్తూ తమకు సహకరిస్తున్నట్లు నటిస్తూ గిరిజన నేతల స్వాధీనంలో ఉంటే ఎవరు కొనుగోలు చేయరు అని వారిని నమ్మించి వారి స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి సుమారు రెండున్నర ఎకరాలను గిరిజనుడు అయిన తన పేరుపై రాయించుకొని ఆ భూమిని ప్లాట్లు చేసి అమ్మి వచ్చిన దానిలో వాటాల వారీగా పంచుకునేందుకు అగ్రిమెంట్ చేసుకున్నాడు. ఈ మధ్యకాలంలో ఆ ప్లాట్లను ఒక్కో కుంటకి లక్ష నుండి రెండు లక్షలకు పైగా అమ్మకాలు ప్రారంభించగా సుమారు ఆరుగురు పైగా కొనుగోలు చేసారు...

**- శరవేగంగా నూతన గృహాలు నిర్మాణం చేపడుతున్న వైనం....**

అందులో బాధాకరం ఏమిటంటే పంచాయతీ లో ప్రభుత్వ ఆస్తులు కాపాడవలసిన పంచాయితీ గుమ్మస్తానే నేను కూడా గిరిజనుడునే అనే భావనతో ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం అందరికీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇతగాడితోపాటు అదే గ్రామానికి చెందిన మరో గిరిజనుడు కూడా ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తున్నట్లు సమాచారం దీంతో కొనుగోలు చేసిన వారు శరవేగంగా నిర్మాణాలు తోపాటు మట్టి తోలకాలు లాంటి పనులను చేపడుతున్నారు విచిత్రమైనది ఏమిటి అంటే ఈ ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసిన వారు అందరూ గిరిజనులే కావటం విశేషం. తమను ఎవరు ఏమి చేయలేరు మేము గిరిజనులం ఇది గిరిజన ప్రాంతం గిరిజన చట్టం మాకే ఫేవర్ గా ఉంటుంది అన్న అహంకారంతో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసి లక్షలు ఘటిస్తున్న రాబందులను కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవిన్యూ శాఖ అధికారులు తమ మొద్దు నిద్దరను వీడి యదేచ్ఛగా ప్రభుత్వ భూములను క్రయ విక్రయాలు చేస్తున్న వాటిని అరికట్టి ప్రభుత్వ భూములను కాపాడాలని పలు రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు మేధావులు కోరుచున్నారు. ఇదే విషయంపై తాసిల్దార్ ని వివరణ కోరగా తుంగారం గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూములు ప్లాట్లు చేసి అమ్ముతున్నట్లు ఫిర్యాదులు అందాయి మా సిబ్బందిని పంపించి సర్వే చేస్తున్నాం అది నిజం మే అని రికార్డులలో ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

**- వాడు రాముడు కాదు రాబందు : గ్రామస్తుడు భూక్య బాలు**




మా గ్రామపంచాయతీలో ప్రజలకు పైకి శ్రీరాముడుల కనిపిస్తున్నది శ్రీరాముడు కాదు... వాడు సాక్షాత్తు రాబందువుకు ఏమాత్రం తీసిపోనోడు గ్రామపంచాయతీలో ఉన్న ప్రభుత్వ భూమిని తన అహంకార బలముతో భూ.. బకాసురుడుగా మారి ప్రభుత్వ భూమిని తన పేరున రాయించుకొని యదేచ్ఛగా విక్రయాలు చేస్తున్నాడు. గిరిజన నేతర్ల స్వాధీనంలో ఉన్న సాక్షాత్తు సర్వే నెంబర్ 35 గల ప్రభుత్వ భూమిని తన పేరు పైన రాయించుకొని ఈ గ్రామపంచాయతీలో నన్ను ఎవరు ఏమి చేయలేరు అన్న విధంగా... అప్పట్లో పురాణాలలో మన పెద్దలు చెప్పినట్టుగా రాముడు నుండి సీతాదేవిని ఎత్తుకుపోయే అందుకు రావణాసురుడు బిచ్చగాడు వేశంలో వచ్చి సీతాదేవిని ఎత్తుకుపోయినట్లుగా మా గ్రామంలో గిరిజన నేతల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని అదే శ్రీ రాముడు పేరు పెట్టుకుని ఆ పెద్దాయన రా బంధువుగా మారి ప్రభుత్వ భూమిని అమ్ముకుంటూ లక్షల గడించాడు. అధికారులు స్పందించి వెంటనే ఈ ప్రభుత్వ భూమిని అమ్మకుండా చూడాలి.

**- ఇది ప్రభుత్వ భూమి అయితే ఏంటి మేము ఎస్టీలం: గ్రామస్తుడు రవి**



వాస్తవానికి మా గ్రామానికి చెందిన కొందరు గిరిజన నేతర్ల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఇదే గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు తన పేరుపై రాయించుకొని ఇండ్ల ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నారు ఈ భూమి కోట్లు విలువ చేస్తుంది. మరికొద్ది సంవత్సరాల ఎవదిలో కొత్తగూడెం రోడ్డు ఓపెన్ కాస్ట్ వల్ల బందు కానుంది అది బంద్ అయితే ప్రత్యేమ్నైగా ఈ రోడ్డు హైవే రోడ్డుగా మారనుంది . కావున రోడ్డు వెంట ఉన్న ఈ ప్రభుత్వ భూమి ని కాపాడవలసిన అవసరం అధికారులకి ఎంతైనా ఉంది అన్నారు.

**- ఇది నిర్వాసితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమి: బానోత్ సోమ్లా, జర్పులతండా**



ఇది ప్రభుత్వ భూమి. ఇందులో కొంత భూమిని జర్పుల తండా గ్రామంలో రైల్వే లైన్ ఏర్పాట్ల లో నివాసాలు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు ఈ ప్రభుత్వ భూముల్లోనే కొందరికి ఇచ్చారు. ఇది ప్రభుత్వ భూమని సంగతి తెలిసి కూడా ఈ భూమునీ ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు కొనుగోలు చేసి గృహాలు నిర్మిస్తున్నారు ఇది ముమ్మాటికి అమ్మటం కొనడం నేరం. ఈ భూమి విలువ కోట్లల్లో ఉంటుంది ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి....

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి: టిపిటిఎఫ్

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు భద్రాచలం కార్యాలయంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని, ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ టిపిటిఎఫ్ జిల్లా క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగిందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.హరిలాల్, జె.రాంబాబు లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.హరిలాల్, జె.రాంబాబు, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి పి.గంగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పి.క్రిష్ణయ్య, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి బి.రవి, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు కె.రామయ్య లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మొట్టమొదటిసారిగా క్రీడా పోటీలు

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాచలం ప్రభాతవార్త :**
ఐటీడీఏ పరిధిలో పనిచేయుచున్న ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులకు మొట్టమొదటిసారిగా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23, 24 తేదీలలో కిన్నెరసాని లోని ప్రభుత్వ మోడల్ క్రీడా పాఠశాలలో నిర్వహించ బడునని ఆయన అన్నారు. ఈ క్రీడల వలన శారీరక ఉల్లాసం పొందుటకు, పని ఒత్తిడి తగ్గించుటకు, ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ఐక్యత స్నేహభావం కలిగి ఉండడానికి ఈ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకిష్టమైన క్రీడలు పురుషులకు మరియు స్త్రీలకు వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వాలీబాల్, టెన్నికాయిట్, సెటిల్ బ్యాట్మెంటన్, చదరంగం (చెస్సు), క్యారమ్స్, మ్యూజికల్ చైర్, 50 మీటర్ల పరువు పందెం, షాట్ పుట్, మహిళలకు స్కిప్పింగ్, లెమన్ స్పూన్, పురుషులకు క్రికెట్ క్రీడలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున ఆసక్తిగల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈనెల 23 శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు పాల్వంచలోని కిన్నెరసాని ప్రభుత్వ మోడల్ క్రీడ పాఠశాల యందు తమ పేర్లు నమోదు చేసుకొని వివిధ క్రీడలలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఆశ్ర పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- జితేష్ వి పాటిల్**

**ఆళ్లపల్లి జనవరి 22 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో మర్కోడు ఆశ్రమ పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మొదటిగా ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రాణంగం తరగతి గదులు హాస్టల్ గదులు మరుగుదొడ్లు డైనింగ్ హాల్ తదితర విద్యార్థులకు సంబంధించినటువంటి మోలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశీలనలో సక్రమంగా నీటిసరపాలేదని నీటి సరఫరా లేకపోవడం వలన మరుగుదొడ్లు విద్యార్థులు వాడుకోవటానికి ఇబ్బందిగా ఉంటుందని తక్షణమే దానికి చర్యలు చేపట్టాలని నిత్యం నీటి సరఫరా విద్యార్థులకు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు వర్షాకాలంలో పాఠశాల భవనంలో లీకేజీల సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే సంబంధిత అధికారులకు అవసరమైన మరమ్మత్తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డైనింగ్ హాలు సామాగ్రి కి సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. పాఠశాల కిచెన్ షెడ్ మరియు కట్టెలపై ఆధారపడుతున్న పరిస్థితిని చూసి గ్యాస్ సరఫరాకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో తరగతి గదిలలో విద్యార్థులతో మమేకమై హాస్టల్ స్థితిగతులపై వివరాలు అడుగు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభ్రమైన పోషకాహారంతో కూడిన రుచికరమైన భోజనం తప్పనిసరి అందించాలని పరిశుభ్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించాలని ఈ విషయంలో విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు జరిగిన తలెత్తిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు వంట కట్టెలు పై ఆధారపడకుండా గ్యాస్ సరఫరా ఏర్పాట్లు చేపిస్తామని అన్నారు. విద్యార్థులకు విద్యా పోషకాహారం వలన ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్మాణ పనులను పరిశీలించారు



కాంపౌండ్ కిచెన్ సెడ్ ప్రహరీ గోడ పది రోజులలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని ఎలాంటి లోపాలు తలెత్తిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య రామకృష్ణ బోధన ఉపాధ్యాయులు తదితరులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "పది"లో వంద శాతం ఫలితాలు సాధించాలి...

## - ఐటిడిఎ భద్రాచలం ఏసిఎంఓ రమేష్

పాల్వంచ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాఠశాలను ఐటిడిఎ భద్రాచలం ఏ సి ఎం ఓ (అకాడమిక్ మోనిటరింగ్ సెల్ అధికారి) కే రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు 100 శాతం ఫలితాలతో పాస్ కావాలని అన్నారు. జీవితంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నప్పుడే లక్ష్యాలను అందుకుంటామని తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి గిరిజన విద్యార్థుల కోసం పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు ఉంటాయో ఫ్లెక్స్ రూపంలో అందించిన కెరియర్ గైడెన్స్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు రోజు వారి నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్ ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ సమిష్టి గురించితో 100 శాతం ఫలితాలు కోసం కృషియాలని అన్నారు.



ఉపాధ్యాయ సమావేశం నిర్వహించి సబ్జెక్టు వారీగా రివ్యూ చేశారు. ఉద్దీపకం వర్క్ బుక్ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని అది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎన్ చందు, స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, శంకర్, స్వరూప రాణి, పద్మావతమ్మ, ఇంగ్లీష్ బాలు, భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు ప్రారంభం..

రుద్రంపూర్, జనవరి 22 ప్రభాతవార్త:

మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ రుద్రంపూర్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు గురువారం ప్రారంభించడం జరిగినది. కబడ్డీ, వాలీబాల్, కోకో ఈ ఆటల పోటీల్లో ఆరు పంచాయతీల నుంచి క్రీడాకారులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రుద్రంపూర్






సర్పంచ్ కేస్లీ, గౌతమ్ పూర్ సర్పంచ్ కళ్యాణి, ధన్బాద్ సర్పంచ్ జ్యోతి, రాంపురం సర్పంచ్ సీతారాములు, అంబేద్కర్ నగర్ సర్పంచ్ స్వాతి, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు , ఎంఈఓ బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాములు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు స్టెల్లా, ప్రేమ్ కుమార్, కవిత, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది.

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు...

## - కొత్తగూడెం డిపో నుండి 110 బస్సు సర్వీసులు..

## - పోస్టర్లు ఆవిష్కరించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

కొత్తగూడెం, జనవరి 22 ప్రభాతవార్త:

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28వ తేదీ నుండి జరుగుతున్న నేపథ్యంలో జాతరకు వెళ్లే భక్తుల కొరకు కొత్తగూడెం డిపో అన్ని ఏర్పాట్లతో సిద్ధమైందని కొత్తగూడెం డిపో మేనేజర్ యు. రాజ్యలక్షి  ్మ తెలిపారు. కొత్తగూడెం డిపో నుండి 110 బస్సులు, ఇల్లందు డిపో నుండి 41 బస్సులు ఆపరేట్ చేయుటకు ప్రణాళికలు సిద్ధమైనవని ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా గురువారం నుండి ఉదయం ఏడు గంటలకు మరియు ఎనిమిది గంటలకు రెండు సర్వీసులను వయా మణుగూరు, ఏటూరు నాగారం ద్వారా మేడారంకు నడపబడునని తెలిపారు. భక్తులు ఆర్టీసీ బస్సులలో సురక్షితంగా ప్రయాణం చేస్తూ అమ్మవార్ల గద్దెల వరకు వెళ్లే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి చార్జీల వివరములు కొత్తగూడెం బస్టాండ్ నుంచి పెద్దలకు 350 రూపాయలుగా మరియు పిల్లలకు 190 రూపాయలుగా నిర్ణయించడమైందని తెలిపారు. మహా జాతరకు ఈనెల 25వ తేదీ నుండి అనగా ఆదివారం నుండి ప్రత్యేకమైన



సర్వీసులు అందుబాటులో ఉంటాయని కావున జాతరకు వెళ్ళు భక్తులు గమనించగలరని తెలిపారు. మహా జాతరకు వివిధ కారణాల ద్వారా వెళ్లలేని భక్తులు అమ్మ వార్ల ప్రసాదాన్ని టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ కొత్తగూడెం కౌంటర్ నందు, నేరుగా లాజిస్టిక్స్ ఆన్లైన్ నందు కేవలం 299 రూపాయలు చెల్లించి బుక్ చేసుకొని ఇంటి వద్దనే ప్రసాదాన్ని పొందే అవకాశం కలదని తెలిపారు. ఇట్టి ప్రసాదంలో బంగారంతో పాటు అమ్మవార్ల ఫోటో మరియు పసుపు కుంకుమలు కూడా అందజేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కొత్తగూడెం డిపో మేనేజర్ కార్యాలయంలో తమ సిబ్బంది తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరిండెంట్ విజయలక్ష్మి, సూపరిండెంట్ (ఫైనాన్స్) సాహిక మరియు ట్రాఫిక్ సూపర్వైజర్ విజయలక్ష్మి, జహీర్, లాజిస్టిక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపురం వనదేవతల జాతరకు పోటెత్తిన భక్తజనం

## - అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## - కొమ్ము నృత్యాలతో ఘన స్వాగతం పలికిన కమిటీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 22:

మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో కొలువు దీరి ఉన్న శ్రీ సమ్మక్క, సారలమ్మ వనదేవతల జాతరకు భక్తజనం పోటెత్తింది. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో భాగంగా రెండవ రోజు అమ్మవార్లను దర్శించుకునేందుకు బుధవారం భక్తులు అధిక





సంఖ్యలో తరలివచ్చారు. రెండు రోజులుగా రాత్రింబవళ్లు జాతర జోరుగా సాగుతోంది. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సమ్మక్క, సారలమ్మ దేవతల గద్దెల అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సాంప్రదాయ కొమ్ము నృత్యం, మేళతాళాలతో కూడా జాతర నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాకారులతో కలిసి నృత్యాలు చేశారు. జాతర రెండవ రోజు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో రాత్రి జాగరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ సంగం లక్ష్మీకుమారి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. భక్తులు అమ్మవార్లకు పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.






# ఆల్ఫా హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నయీమ్ ఖురేషి

పాల్వంచ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:



పాల్వంచ బస్టాండ్ కాంప్లెక్స్ లో కొత్తగా ప్రారంభించిన ఆల్ఫా హోటల్ ను రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి గురువారం సందర్శించి హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమూద్ ఖాన్ హోటల్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు, జర్నలిస్టు వహాబ్, జల్లిపల్లి కాశీ విశ్వనాథం, ఫరీద్ ఇబ్రహీం హోటల్ యాజమాన్యం ఎండీ రహీం, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో వందేళ్లు కూడా ప్రజలతో మమేకం

## - భారత గడ్డపై సిపిఐది తిరుగులేని ప్రస్థానం

## - త్యాగాలు, పోరాటాలతో మమేకమైన ఏకైక పార్టీ

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, జనవరి 22 ప్రభాతవార్త:



భారతగడ్డపై సిపిఐది తిరుగులేని ప్రస్థానం అని, 1925లో దేశ స్వతంత్రాకంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ అనేక త్యాగాలు, పోరాటాలతో మమేకమై ఉందని సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలో గల గౌతంపుర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతవసంత పైలాన్ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... పేదలు, కార్మికులు, రైతులు, రైతుకూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే నాటి నుండి నేటి వరకు ఎర్ర జెండా పనిచేస్తోందని చెప్పారు. రానున్న వందేళ్లు కూడా ప్రజలతో మమేకమై సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. ఈనెల 18న ఖమ్మం కేంద్రంగా నిర్వహించిన సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభకు దేశ విదేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారని, కనీ వినీ ఎరుగని రీతిలో సభ జరిగిందని, లక్షలాది మంది హాజరైన ఈ సభ దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల పని అయిపోయిందని అనేక మంది అవాకులు చెవాకులు పేలుతున్నారని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో మొన్నటి సభతో దేశంలో సూడో మేధావులుగా చెప్పుకునే వారికి అర్థమయ్యే ఉంటుందన్నారు. ప్రతీ కమ్యూనిస్టు కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగిన నాడు ఆ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని, ఆ దిశగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. వట్టికొండ మల్లిఖార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రంగయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళీ, జీ వీరస్వామి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య ధస్రు, ఎస్కే ఫయూం, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల రమేష్, నాయకులు తోట రాజు, బొర్రా కేశవరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ వైపు నుంచే బైపాస్ రోడ్ నిర్మాణం చేపట్టాలి

**- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అనుదీప్ అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్‌కి కలెక్టర్ ఆదేశాలు**



**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్)గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బైపాస్ ద్వారా రోడ్ నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ మందా కరుణ,ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు మాధినేని వీరభద్రరావు బృందంతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.రావినూతల గ్రామం నుండి పొద్దుటూరు వరకు మంజూరైన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వల్ల గోవిందాపురం(ఎల్) గ్రామంలోని ఇండ్లు, ప్రహరీ గోడలకు నష్టం జరుగుతుందని గోవిందాపురం(ఎల్) నుండి ఇంటిగ్రేటెడ్ స్కూలు మీదుగా లక్ష్మీ మ్రపురం వరకు బైపాస్ మార్గం ద్వారా రోడ్డు వేయాలని ఆ వినతి పత్రంలో కలెక్టర్ ను కోరారు. ఈ రోడ్డు ప్రస్తుతం గోవిందాపురం గ్రామం మధ్యగా వెళ్తుండటంవల్ల మా గ్రామంలోని అనేక ఇండ్లు, ప్రహరీ గోడలు, వ్యక్తిగత స్థలాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ రోడ్డు నిర్మాణం కొనసాగితే గ్రామస్తుల నివాసాలకు, ఆస్తులకు భారీ నష్టం కలగడమే కాకుండా, ప్రజల భద్రతకూ కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రజల ఆస్తులకు నష్టం కలగకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారంగా, గోవిందాపురం ఎల్ గ్రామం నుంచి ఇంటిగ్రేటెడ్ స్కూలు మీదుగా లక్ష్మీ మ్రపురం వరకు బైపాస్ మార్గం ద్వారా ఆర్ అండ్ బి రోడ్డును కలపవలసిందిగా ఆ వినతి పత్రంలో కోరారు.అదేవిధంగా గ్రామంలోని పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వివరించారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ సానుకూలంగా స్పందించినట్లు మందా కరుణ తెలిపారు. తక్షణమే బోనకల్ తహసీల్దార్ ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోలక్ష్మీ మ్రపురం సొసైటీ మాజీ అధ్యక్షులు మాదినేని వీరభద్ర రావు . వినతి పత్రం అందించిన వారిలో ఆ గ్రామ సీపీఐ(ఎం) నాయకులు తమ్మారపు లక్ష మ్రణ్ రావు, నల్లమోతు నాగేశ్వరరావు, వల్లంకొండ సురేష్, గోళ్ళ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# డిపోలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**మధిర జనవరి 22 ప్రభాతవార్త:**



రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని మధిర ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎంవిఐ వరప్రసాద్, మధిర పట్టణ సీఐ దోమల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవర్ ఉద్యోగుల అయిన డి. శ్రీనివాసరావు, జి.మురళీ బాబు, కేఎస్ రాజు ల ను సన్మానించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల పై ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ నందు వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ వ్యాస రచన పోటీలో, మొదటి బహుమతి ఎస్.కె. బషీరుద్దీన్ , రెండవ బహుమతి నాగపూర్ణిక , మూడవ బహుమతి వెంకట్ లాస్య బహుమతులు పొందారు.ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య మధిర డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# ఇకపై ఆన్లైన్ ద్వారానే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా

**- జిల్లాలో మన ఇసుక వాహనం పైలట్ ప్రాజెక్ట్ అమలు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 22 ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్రంలో ఇసుక రవాణా, సరఫరా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా, నియంత్రిత విధానంలో అమలు చేయాలనే స్పష్టమైన లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ˇమన ఇసుక వాహనం ఆన్లైన్ సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, అవినీతి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కొత్త విధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ విధానాన్ని ముందుగా పైలట్ ప్రాజెక్ట్‌గా జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర గనులు , భూగర్భ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండిసి) అధికారులు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలోˇమన ఇసుక వాహనం ఆన్లైన్ వ్యవస్థ పని విధానం, ఇసుక బుకింగ్ విధానం, రవాణా అనుమతులు, జీపీఎస్ ట్రాకింగ్, చెల్లింపుల విధానం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇకపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగాˇమన ఇసుక వాహనం ఆన్లైన్ సిస్టమ్ ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ నిర్మాణ పనులు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సహా అన్ని అవసరాల కోసం మాన్యువల్ కూపన్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అనుమతి, ప్రతి రవాణా, ప్రతి లావాదేవీ పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరుగుతుందని, ఇందులో ఎలాంటి మానవ జోక్యం ఉండదని అన్నారు. మండలాల వారీగా ఇసుకకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా తక్షణమే ఇసుక లభ్యత ఉన్న రీచ్‌లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన రీచ్‌ల వివరాలు, రవాణా సామర్థ్యం, రోజువారీ సరఫరా వివరాలను సమగ్రంగా ఏడి మైన్స్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. తద్వారా ఇసుక కొరత లేకుండా ప్రజలకు సకాలంలో సరఫరా చేయవచ్చని తెలిపారు. ఈ కొత్త విధానం సమర్థవంతంగా అమలవ్వాలంటే అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలు సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ వ్యవస్థపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందారని, ఫీల్డ్ స్థాయిలో కూడా పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, ధరల పెంపు వంటి అంశాలపై కఠిన నియంత్రణ చర్యలు అమల్లోకి వస్తాయని హెచ్చరించారు. ఈ ఆన్లైన్ సిస్టమ్ ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగంగా, నమ్మకంగా, అవినీతి రహితంగా ఇసుక లభ్యత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఏడి మైనింగ్ అధికారులు, పీఓ టీజీఎండిసి, సిజిజి (హైదరాబాద్) ప్రతినిధులు, మండల స్థాయి తహసిల్దార్లు, ఎంపిడివోలు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన విలేకరి బషీర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



**ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :** ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి విలేకరి షేక్ బషీర్ ను బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ తొలి ట్రైకార్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ బషీర్ కాలు ఫ్రాక్చర్ అవ్వడంతో ఆయన ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తాటి వెంకటేశ్వర్లు నేరుగా బషీర్ ఇంటికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ, బషీర్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జబ్బార్, ముత్తయ్య, జంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# వృత్తి పట్ల అంకిత భావం ఉన్న వ్యక్తి విశ్వనాథం

**- సంస్మరణ సభలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి..**

**మధిర జనవరి 22 ప్రభాతవార్త :**



వృత్తి పట్ల అంకిత భావం, సమాజం పట్ల సామాజిక స్పృహ ఉన్న గొప్ప వ్యక్తి బోడేపూడి విశ్వనాథం అని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు అన్నారు.గురువారం రావిరాల లక్ష ్మణరావు అధ్యక్షతన ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ ఎంఈఓ బోడేపూడి విశ్వనాథం సంస్మరణ సభ జరిగింది. ఉపాధ్యాయుడిగా, హెచ్ఎంగా, మండల విద్యాశాఖ అధికారిగా తాను పనిచేసిన ప్రతిచోట గ్రామస్తుల, ఉపాధ్యాయుల మన్ననలు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు బోడేపూడి విశ్వనాథం గారని, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా ఉద్యోగ విరమణ అనంతరం కూడా తమ స్వగ్రామంలోని పాఠశాల తరగతి గదుల నిర్మాణంలో అవిరళమైన కృషి చేశారని అన్నారు. షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు, గుగులోత్ రామకృష్ణ, ఏ వినోద్ రావు, బండారు నాగరాజు, ఇర్రి వీరయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ముత్యాలు కుటుంబానికి పాత గంగారం గ్రామస్తుల ఆర్థిక చేయూత

**ములకలపల్లి,జనవరి 22 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పాత గంగారం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల అకాల మరణం చెందిన మిడియం ముత్యాలు కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. ముత్యాలు మరణంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో గ్రామస్తులందరూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. సమీకరించిన 29,000 రూపాయల నగదును శనివారం ములకలపల్లి మండల ఎంపిఒ రమేష్ స్థానిక సర్పంచ్ సోడే చైతన్య,పంచాయతీ కార్యదర్శి సునేష్ చేతుల మీదుగా ముత్యాలు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన ముత్యాలు మరణం బాధాకరమని, వారి కుటుంబానికి గ్రామస్తులంతా కలిసి ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. తోటి కార్మికుడి కుటుంబం రోడ్డున పడకుండా గ్రామస్థులు చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కణితి సత్యనారాయణ, వాడే శేషగిరి, మడకం రమేష్ మడకం సురేష్, ఊకే నాగేంద్ర, సున్నం ప్రసాద్, చాప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండె చప్పుడు “వార్తా”పత్రిక...

**- క్యాలెండర్ ఆవిష్కరించిన ఎండి రజాక్**



**రుద్రపూర్, జనవరి 22 ప్రభాతవార్త:**

సంచలమైన కథనాలను ప్రచురిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ఖివార్తాఖిపత్రిక ప్రజల గుండెచప్పుడుగా మారిందని ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ అన్నారు. గురువారం ఏరియా వర్క్ షాప్ ఆవరణలో వార్తాపత్రిక 2026 సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. వార్తాపత్రికలో వస్తున్న కథనాలు చాలా బాగున్నాయి అని, భవిష్యత్తులో మరిన్ని మంచి మంచి కథనాలతో ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకుపోవాలని ఆకాంక్షి ంచారు. వార్త రుద్రంపూర్ విలేకరి శేఖర్ తో పాటు ఐ ఎన్ టి యు సి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, సీతారామరాజు, సంగవీర ఐమన్స్, ఎస్డ.యాకుబుద్దీన్, ఎస్కే. ఖాజా పాషా, ఎస్ జయరాజ్, పి ప్రవీణ్, మేకల గిరిబాబు, నరేందర్, శివరాం, నరసింగం, జాన్సన్, మురళి, డా. ఖాన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరణ

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



**కొత్తగూడెం, జనవరి 22 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్‌ను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ కె. రాఘవులు, కొత్తగూడెం డివిజన్ ఇన్‌చార్జ్ ప్రెసిడెంట్ కే. కోటేశ్వరరావు, సభ్యులు ఎస్. రాంబాబు, ఏ. ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత...

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 22 ప్రభాతవార్త:**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన ఖిఅరైవ్‌ఆలైవ్ఖి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ స్థానికులు, వ్యాపారస్తులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాలను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. అరైవ్‌ఆలైవ్ అనే కార్యక్రమంతో ప్రతిష్టాత్మకంగా కేవలం రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు శ్రమించడం హర్షనీయమని కొనియాడారు. ప్రజల భద్రత,సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీస్ శాఖకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, 3టౌన్ సీఐ శివప్రసాద్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, ఎస్సై విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల, శేఖరం బంజర్ ఆరోగ్య కేంద్రాల తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**కొత్తగూడెం, జనవరి 22 ప్రభాతవార్త:**






జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రమదానం - సమిష్టి భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రత, వాడకం లేని పరికరాలను తొలగించిన విధానంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మీటింగ్ హాల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి, అక్కడ జరుగుతున్న పనితీరును నిశితంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కార్యాలయంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో డెమో నాగలక్ష్మి ్మ, డిపి ఎం ఓ మోహన్, డిపి యు సలితతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐలో చేరిన యువత

**- కండువాలు కప్పి ఆహ్వానించిన కూనంనేని**

**- యువతరంతోనే దేశాభివృద్ధి**



**కొత్తగూడెం, జనవరి 22 ప్రభాతవార్త:**

యువ తరంతోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, సిపిఐలో చేరేందుకు యువత ముందుకు రావడం అభినంద నీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివ రావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్(పాల్వంచ) కు చెందిన పలువురు యువకులు కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్ష ్యంలో గురువారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని వారికి జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రగతి యువతపై ఆధారపడి ఉందని, యువకులు కమ్యూనిస్టు భావాజాలాన్ని ఒంటపట్టించుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేందుకు కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన యువత వారివారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి పాటుపడాలని, ప్రతీ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపిన నాడు ఓ కమ్యూనిస్టుగా పొందె సంతృప్తి వేరుగా ఉంటుందని తెలిపారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ తీసుకునే నిర్ణయాను సారంగా పని చేయాలని, అభ్యర్థుల గెలుపై లక్ష ్యంగా ముందుకు సాగాలన్నారు. కే రవీంద్రబాబు, జి ప్రశాంత్, పి మధు, సిహెచ్ సాయికిరణ్, కే హుస్సేన్, కే శివప్రసాద్, కే నాగేంద్రబాబు, కేసతీష్, కే మోహన్, ఎంజవన్నల ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్ తదితరులున్నారు.

## వీబీజీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం...

**- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర చేస్తున్న మోడీ**

**- కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి**

**- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**




**చుంచుపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:** వీబీజీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మండిపడ్డారు. చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండా సర్పంచ్ వీరు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి తోటా దేవి ప్రసన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఐ ఎన్ టి సి నాయకులు రజాక్ సహా పలువురు నేతలతో కలసి పాల్గొన్న ఆమె మాట్లాడుతు పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం చట్టం తేవడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం తేవడం మూలంగా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. పేదలను శిక్షి ంచేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ఖివికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)ఖి (వీబీజీరామ్ జీ)గా మార్చే బిల్లును తప్పుబట్టిన ఆమె గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం వలసలను తగ్గించడం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని గతంలో ఉన్న బిల్లులో 90శాతం కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించి మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలు పెట్టి తీర్మానాలు చేసి కొత్త చట్టం రద్దు కోసం కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కేస్ లీ శ్రీకాంత్ వెంకట్ కనకరాజు కిషన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ నాగరాజు చుంచుపల్లి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికే పోలీస్ శాఖ "అరైవ్ అలైవ్" కార్యక్రమం

**- ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా నగరలోని ఎస్ ఆర్ కాలేజ్ విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమని బంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్, అలైవ్ కార్యక్రమం రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా వాహనదారులకు, విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలపై ప్రతి





ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమన్నారు. ట్రాపిక్ నియమాలు పాటించడం చట్టపరమైన బాధ్యతే కాదని మన కుటుంబాల భద్రతకు సంబంధించినఅంశమన్నారు. రోడ్డు భద్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపకుండా ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షి తంగా ఉంచాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతే లక్ష్యంగా "అరైన్ అలైన్" కార్యక్రమం: ట్రాఫిక్ ఏసీపీ

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించినఅరైవ్ అలైవ్ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ చైతన్య కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే




ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్ల వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

# ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ సహాయంతో ఇసుక సరఫరా

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు**

**- మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్‌పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త:

ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా పూర్తి పారదర్శకంగా ఇసుక పంపిణీ కి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో ఇసుక పారదర్శకంగా పంపిణీకి ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అప్లికేషన్ అమలుకు వచ్చిన తర్వాత మాన్యువల్ గా ఇసుక పంపిణీ చేయవద్దని కలెక్టర్ అన్నారు. అప్లికేషన్ లాంచ్ కాగానే జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు, వాటిలో ఇసుక లభ్యతపై జాయింట్ తనిఖీలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. డాటాలో ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో, ఏ రీచ్ లో ఎంత క్యూబిక్ మీటర్ల మేర ఇసుక లభ్యత ఉందో అప్లికేషను కు మ్యాపింగ్ చేయాలన్నారు. వచ్చే సోమవారం కల్లా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇసుక పంపిణీకి ధర నిర్ణయం చేపట్టాలన్నారు. సరసమైన ధరలో, సమయానికి ఇసుకను అందిస్తే, వినియోగదారుడు ప్రయివేటు కు వెళ్లి, నాసిరకం ఇసుక కొనే



అవసరం కలగదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ అవసరాలకు మొదటగా ఇట్టి అప్లికేషన్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణాలకు అమలుచేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ అప్లికేషన్ పై




అధికారులు పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర తనిఖీ, ఆమోదం తెలపాల్సి ఉన్నందున ఇట్టి దానిపై ఎంపిడివోలు మండల స్థాయిలో వర్క్ షాప్ ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులకు, ట్రాన్స్పోర్ట్ వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆమోదం పిదప తహసీల్దార్ చే టోకెన్ జారీచేయుట జరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజల్లో ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడివోలకు ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం తహశీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందేహాల నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాథ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండీ పిడియస్‌యూ రాష్ట్ర 23వ మహాసభలు

**- పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కాంపాటి పృధ్వి, అనిల్**

ఖమ్మం టౌన్, జనవరి 22(ప్రభాతవార్త):



ఖమ్మం పట్టణంలో పి డి యస్ యూ 23వ రాష్ట్ర మహాసభలు నేటి నుండి 25వరకు జరగబోతున్నాయని సభల విజయవంతం కై విద్యార్థులు తరలిరావాలని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పి డి యస్ యూ ఐదు దశాబ్దాలుగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఎందరికో విప్లవ చైతన్యాన్ని అందించిందని, హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీ సమస్యల దాకా హై స్కూల్ నుంచి వృత్తి విద్యా కళాశాలల దాకా ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థులకు బాసటగా నిలిచిందని అన్నారు. అవినీతి అక్రమాలను నిలదీసి ప్రభుత్వాలను నిగ్గదీసిందని అన్నారు. విద్యారంగానికి శాస్త్రీయ విజ్ఞాన,వెలుగులు అందించాలని విద్యార్థులు సమాజంతో అనుసంధానంగా జీవించాలనే లక్ష్యంతో పి డి యస్ యూ పని చేసిందని అన్నారు. ఎన్నో త్యాగాలకు చిరునామాగా నిలిచిన పి డి యస్ యూ సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో నేటి నుండి 24,25తేదీలలో జరుపుకోబోతుందని ఈ సభలు ఒక చారిత్రక నేపథ్యంతో జరుగుతున్నాయని విద్యార్థులు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఈ సభలను విజయవంతం చేయాలని వారు కోరారు. మూడు రోజులపాటు జరిగే ఈ సభలు మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ వరకు విద్యార్థి ప్రదర్శన అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రం (జార్జిరెడ్డి నగర్) లో బహిరంగ సభ ఉంటుందని ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజా కవి జయరాజు పాల్గొని ప్రసంగిస్తారని,రెండవ రోజు ప్రారంభమయ్యే ప్రతినిధుల సభలో ప్రారంభ ఉపన్యాసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్షీ ్మనారాయణ తొలి పలుకులు ప్రముఖ విద్యావేత్త ఐ వి రమణ రావు, వక్తలు టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం అధ్యక్షులు వి.మనోహర్ రాజు గారు ప్రసంగిస్తారని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఫాసిజంప్రతిఘటన విద్యార్థుల కర్తవ్యాం అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ప్రసంగిస్తారని, కల్చరల్ ప్రోగ్రాం ప్రారంభికులు గుమ్మడి నరసయ్య సినీ దర్శకులు పరమేష్, స్వచ్ఛమైన పల్లె ప్రేమ కథ చిత్రం రాజు వెడ్స్ రాంబాయి సినిమా దర్శకులు కాంపాటి సాయిలు పాల్గొంటారని తెలిపారు. మూడవరోజు విద్యారంగం సంక్షోభం అనే అంశంపై వైస్ ప్రిన్సిపాల్ ఆర్ట్స్ కళాశాల ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల కర్తవ్యం పి డి యస్ యూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ పాల్గొని బోధిస్తారని తెలిపారు. పత్రికా విలేకరుల సమావేశంలో పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. లక్ష్మణ్, వి వెంకటేష్, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, డి శ్రీమంత్, సాదిక్,హరీష్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం ఉదయించేనా...

**- భూ కేటాయింపులు రహదారి కోసం**

**శంకుస్థాపనలు మాత్రమే..**

**- పనులు ప్రారంభమయ్యేది ఎన్నడో....?**






**అశ్వాపురం,ప్రభాతవార్త, జనవరి 22:**

మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని భీముని గుండం కొత్తూరు గ్రామంలో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చింది. నూతనంగా నిర్మించే ఈ నవోదయ పాఠశాల నిర్మాణం కోసం అప్పటి శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో వారి పట్టుదలతో అధికారులు 30 ఎకరాల భూమిని సేకరించి ప్రభుత్వానికి అప్పగించారు.పాఠశాల నిర్మాణ ప్రతిపాదిత ప్రదేశం వరకు రహదారి నిర్మాణం కోసం ఎస్టి ఎస్టిఎఫ్ నిధుల నుంచిరూ.1.50 కోట్ల నిధులు కూడా మంజూరు చేశారు. ఇట్టి దానికి 2023 ఆగస్టులో శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహించటం జరిగినది.ఇక తరువాయి భాగం పనులు ప్రారంభం కావాల్సి ందే మిగిలింది. ఈలోగా శాసనసభ ఎన్నికలు రావడం బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో పాటు అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు కూడా శాసనసభ్యులుగా ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం కేంద్రంలో,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కనీసం పాఠశాల కోసం పట్టించుకున్న పరిస్థితి కనపడటం లేదు.నాటి నుండి నేటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు సువిశాలమైన వాతావరణం పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భీమునిగుండం కొత్తూరు ప్రాంతంలో నవోదయ పాఠశాల నిర్మాణం జరుగుతుందంటే ఆనాడు అందరూ సంతోషపడ్డారు.. గిరిజన విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందుబాటులోకి వస్తుందని ఆనందపడ్డారు అయితే ఇప్పుడు వారి ఆనందం ఆవిరై పోయే మాదిరిగా కనిపిస్తుంది పాఠశాల నిర్మాణం కోసం 30 ఎకరాలు స్థలం ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఇక్కడ నవోదయ పాఠశాలలను నిర్మిస్తుందో లేదో కూడా తెలియని పరిస్థితి. ప్రస్తుత ప్రభుత్వం నుండి ఈ పాఠశాల నిర్మాణంపై ఎలాంటి కదలికలు లేవకపోవడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.అసలు నవోదయ పాఠశాల నిర్మాణం జరుగుతుందా లేదా జరిగితే ఎప్పుడు జరుగుతుంది.అనే సందేహాలు ప్రజల్లో ప్రారంభమయ్యాయి.సకల సౌకర్యాలు ఉన్న ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నవోదయ పాఠశాల నెలకొల్పటం కోసం రాష్ట్రానికి చెందిన జిల్లా మంత్రులు, స్థానిక శాసనసభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు కోరుతున్నారు. భావితరాల వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధునాతనమైన నూతన విద్యా విధానాన్ని అందించాలంటే జిల్లాకు చెందిన మంత్రులు భీమునిగుండం కొత్తూరు వద్ద నిర్మించ తలపెట్టిన ఈ పాఠశాల నిర్మాణంపై దృష్టి సారించాల్సి ందేనని పలువురు అంటున్నారు. గిరిజన బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం ఉపయోగపడే ఈ నవోదయ పాఠశాలపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మంత్రులు మరి ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ందే.

## చెత్త సేకరణ పనులు చేపట్టండి

**- వర్తక సంఘం అధ్యక్షులు సురేష్**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 22:**

మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో చెత్తను సేకరణ చేపట్టాలని ఎక్స్ రోడ్ వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా గురువారం ఇ బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ వాగబోయిన చంద్రరావుకు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెత్త డాక్టర్ రాని కారణంగారోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం పేరుకు పోయి దుర్వసన వస్తుంది అన్నారు. మేడారం జాతర సందర్భంగా వాహనాల రద్దీ పెరిగి సేదతిరే భక్తుల వలన వ్యర్థపదార్థాలతో పాటు వాటర్ బాటిల్స్ గాజు సీసాలు సైతం రోడ్డుకి ఇరువైపులా ఉండి ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి,ఎస్వి రెడ్డి, మురళి, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

**- మణుగూరు సిఐ పాటి నాగబాబు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22:**





విద్యార్థులు క్రీడా నైపుణ్యతను పెంచుకోని, ఆటల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని మణుగూరు సీఐ పాటీ నాగబాబు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలో గల రాధికా కాన్సెప్ట్ హైస్కూల్లో వార్షిక క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు అనేవి విద్యార్థుల జీవితం వృద్ధి చెందటంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఆటల ద్వారా శారీరక, మానసిక, క్రమశిక్షణతో కూడిన జీవితం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.ఈ క్రీడలు ఈనెల 22, 23,24, తేదీలలో జరగనున్నట్లు పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం నరేష్, డైరెక్టర్స్, సిహెచ్ జయసింహారెడ్డి, జి.సంపత్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నూకారపు రమేష్, ఉపాధ్యాయులు ఉష, కీర్తి, నరేందర్, చంద్రకళ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు భూమి పూజ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , హౌసింగ్ ఏఈ సంతోష్, హౌసింగ్ వార్డు ఆఫీసర్ రమేష్, వర్కు ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, అనిల్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ శ్యామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , కోలపిన్ని మానస , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరు రాజు , మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య , ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, బానోతు లక్ష్మణ్ , కుర్రం రవి , రామ్ రెడ్డి , పాతూరి వెంకన్న , ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టర్ ఆవిష్కరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22:**

మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్ గురువారం మేడారం ప్రసాదం పోస్టర్ ను ఆవిష్కరించారు. నిద్ర పోయిన మాట్లాడుతూ మేడారం జాతర రద్దీ దృష్ట్యా వెళ్లలేని భక్తులు రూ.299 చెల్లించి ప్రసాదం భక్తులు ఇంటి వద్దకే వస్తుందన్నారు. దీని కొరకు మీ దగ్గరలోని కార్గో కౌంటర్ల వద్ద కానీ టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ వెబ్సైట్ నందు బుక్ చేసుకోవచ్చని అయన తెలిపారు.






## ఇసుక ర్యాంపులను తనిఖీ చేసిన తహశీల్దార్ మణిధర్

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 22:**



మండల పరిధిలోని రాంనగర్,బట్టిల గుంపు ఇసుక ర్యాంపులను తహశీల్దార్ మణిధర్ గురువారం తనిఖీ చేశారు. ర్యాంప్‌లో జరుగుతున్న కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాలకు సంబంధించిన అనుమతులు,రవాణా పత్రాలు,రికార్డులను పరిశీలించారు.ర్యాంప్ నిర్వహణ విధానం,రోజువారీ ఇసుక తవ్వకాల పరిమాణం, వాహనాల రాకపోకల వివరాలపై సమాచారం సేకరించారు.అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయా,లోతు పరిమితులు పాటిస్తున్నారా, పర్యావరణ ప్రమాణాలు అమలు చేస్తున్నారా,అనే అంశాలపై తహశీల్దార్ ఆరా తీశారు.ర్యాంప్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఇసుక తవ్వకాల్లో పారదర్శకత పెంచాలని,ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

## మణుగూరు ఏటూర్ నాగారం రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**- మణుగూరులో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22:**


మణుగూరు నుండి ఏటూర్ నాగారం వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న గుంతలను వెంటనే పూడ్చి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిమాడ్ చేస్తూ మణుగూరు మండల కేంద్రంలో గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మణుగూరు అంబేద్కర్ సెంటర్లో ఉన్న మసీద్ నుండి ఎల్ఐసి ఆఫీస్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఇసుకను తొలగించాలని అన్నారు. మణుగూరు నుండి ఏటూర్ నాగారం వెళ్లే ప్రధాన రహదారి గుంత లతో రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రయాణం ఇబ్బందికరంగా మారిందని ,టూ వీలర్స్, ప్రయాణికులు, అనేకమంది గుంటలలో పడి కాళ్లు చేతులు విరగొట్టుకున్నారని, అనేక యాక్సిడెంట్లు జరిగాయని, అయిన దీనిపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన స్పందన లేదని, ప్రతి రోజ వందల లారీలు, వరంగల్,ఏటూరినాగారం వరకు నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారని, దీంతో పాటు ఈనెల మేడారం జాతర ఉన్న సందర్భంగా మణుగూరు నుండి రెండు రాష్ట్రాల వారు ఈ రహదారి నుండే ప్రయాణాలు చేసే పరిస్థితి ఉన్నందున, ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ పట్టించుకుని గుంతలు లేకుండా తాత్కాలిక మరమ్మతులైన చేపట్టి, యాక్సిడెంట్లు జరగకుండా ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శిలు దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, సిపిఐ మణుగూరు పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, అడబాల ప్రవీణ్, యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో "హస్తం" జోరు

- మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం!
- గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- 24వ వార్డులో మాజీ కౌన్సిలర్ దంపతుల చేరిక
- టికెట్ ఎవరికిచ్చినా సమిష్టిగా పనిచేయాలని పిలుపు

ఇల్లందు, జనవరి 22, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల వేళ ఇల్లందులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. గురువారం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ శనిగారపు శృతి రమేష్ దంపతులు తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



- మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత ప్రభుత్వం కేవలం అబద్ధపు హామీలతో ప్రజలను వంచించిందని, అభివృద్ధిని గాలికొదిలేసిందని మండిపడ్డారు. "అధికారంలో ఉన్నప్పుడు పట్టణాన్ని పట్టించుకోని వారు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజల ప్రభుత్వమని, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

- ఇంటింటికీ కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

వార్డుల్లోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎమ్మెల్యే విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు మున్సిపల్ టికెట్ ఎవరికి కేటాయించినా, అభ్యర్థి గెలుపు కోసం విభేదాలు పక్కన పెట్టి అందరూ కలిసి పనిచేయాలి. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి. ప్రజలు ప్రభుత్వం వైపే ఉన్నారని, మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డ డానియల్, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్ళపల్లి అనసూయ, పులిగళ్ల మాధవరావుతో పాటు పలువురు సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులతో వార్డుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేటి నుండి పట్టణంలో బహుజన చైతన్య యాత్ర

ఇల్లందు అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 23 నుంచి 26 వరకు బహుజనుల చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఏక్తా భవనంలో నిర్వహించినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న ప్రజల కోసం పోరాటం చేసే యువతను ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించుకునేందుకు బీసీ సంఘాల ఐక్యవేదిక ముందుకు సాగుతుందన్నారు పార్టీలకతీతంగా సామాజిక వర్గాలకు అతీతంగా ఏ పార్టీ నుండి పోటీ చేసిన ఆ వ్యక్తి అవార్డు ప్రజల నమ్మకాన్ని సమస్యలను పరిష్కరిస్తూ ప్రశ్నించే తత్వం కలిగినటువంటి వ్యక్తులను గుర్తించి తాము వారి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు ఎందుకోసం సబండ వర్గాల సమైక్యత కోసం మూడు రోజులపాటు పట్టణంలో విస్తృతంగా 24 వార్డుల్లో పర్యటించి పోటీలో ఉన్నటువంటి ఆశావాహుల బలాబలాలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా అన్ని స్థానాల్లో జనరల్ స్థానాల్లో సైతం పోటీపడి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభ్యర్థుల గెలుపుతో పాటు రిజర్వేషన్లు కేటాయించబడిన స్థానాల్లో పోటీపడుతున్న ప్రజల కోసం పాకులాడే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మూడు రోజుల పాటు చేపట్టే బహుజన యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సామాజిక వర్గాలన్నీ అందరికీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏక్తాభవన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ బోడ బాలు నాయక్

టేకులపల్లి జనవరి 22 ప్రభాతవార్త :

గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి కూలీలతో కలిసి ప్రారంభించిన టేకులపల్లి సర్పంచ్ బోడ బాలునాయక్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామ అభివృద్ధి కి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఈ పథకం ద్వారా గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని పనులు నాణ్యత పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత



అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ దీప్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన

టేకులపల్లి జనవరి 22 ప్రభాతవార్త :

టేకులపల్లి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంచడానికి గ్రంథాలయ బాట ప్రజల వద్దకు గ్రంథాలయం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నాగన్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు చదువుకోడానికి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గోలియా తండా సర్పంచ్ నాకా నాయక్ డిసిసి బ్యాంక్ మేనేజర్ హై స్కూల్ హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన టియుసిఐ ప్రతినిధి బృందం

ఇల్లందు అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్,టియుసిఐ ఇల్లందు బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఎస్ గణేష్ ని కలిసిన టియుసిఐ నాయకులు కలిసి ఆయనకి అభినందనలు తెలిపారు. నల్గొండ గ్రూప్ వన్ హోదాలో కమిషనర్ గా పనిచేస్తున్న గణేష్ను ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గా ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పడం అభినందనీయమన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయనకి విన ఇంచారు. అందజేశారు.



సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, శానిటేషన్ వాటర్ సప్లై ప్రెసిడెంట్లు నాయిని కృష్ణ దుర్గా మహేష్, సిహెచ్ కుమార్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రామచంద్రయ్య వీరస్వామి బాజీ పాల్గొన్నారు.

## గ్రంథాలయం కార్యాలయానికి బీరువా అందజేత

టేకులపల్లి జనవరి 22 ప్రభాతవార్త :



టేకులపల్లి గ్రంథాలయం శాఖ కార్యాలయానికి పదివేల రూపాయల బీరువా అందజేసిన బానోత్ సంజయ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హైదరాబాద్ గ్రంథాలయం గ్రంథాల బాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని అందజేశారు ఈ కార్యక్రమంలో సంజయ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు సీఎం కప్ క్రీడల పోటీలు

- క్రీడల కన్వీనర్ ఉండేటి ఆనంద కుమార్
- క్రీడాకారులు ప్రతిభ కనబరచాలి: వేముల నరేష్

అన్నపురెడ్డిపల్లి,జనవరి 22,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలో క్లస్టర్ స్థాయి పోటీలను అన్నపురెడ్డిపల్లి మండలంలోని అన్నపురెడ్డిపల్లి క్లస్టర్లలో మర్రిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గాలం కాటమరాజు.ఎర్రగుంట క్లస్టర్లో పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వేముల నరేష్.వాలీబాల్ పోటీలను గురువారం లాంఛనంగా ప్రారంభించారు.తెలంగాణను ఒలంపిక్స్ క్రీడల హబ్గా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ క్రీడ ప్రధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రతిభలను వెలికి తీసి. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు సీఎం కప్ రెండో ఎడిషన్ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని. క్రీడల కన్వీనర్ ఉండేటి ఆనంద కుమార్ విశ్లేషించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిభ కనపరచి.బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు.మండల స్థాయి క్రీడలు జనవరి 28 నుండి 31 లోపు జరుగుతాయని. జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని. ఎంఈఓ ఆనంద్ కుమార్ తెలియజేశారు.క్రీడాపోటీలను క్లస్టర్ వ్యాయామ ఉపాధ్యాయులు సున్నం కృష్ణారావు,లకావతు జయరాం నిర్వహిస్తారన్నారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శంకర్



మహాదేవన్,ఉపాధ్యాయులు సునంద రెడ్డి,మోతీలాల్,బాలు, బాబురావు, సుశీల, శాంతి కుమారి, వసంత, పద్మ, క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**రోడ్డు భద్రత ప్రతీ పౌరుడి బాధ్యత: ఎమ్మెల్యే జారె**

**మైనర్‌లు డ్రైవింగ్ చేయరాదు: డిఎస్పీ సతీష్ కుమార్**

*అశ్వారావుపేట రూరల్, జనవరి 22 (ప్రభాతవార్త):*

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా గురువారం స్థానిక వ్యవసాయ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా




ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యతని అని పేర్కొన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అనుకోని సంఘటనల వల్ల



యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అవకాశముందని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అధిక వేగంతో ప్రయాణించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు. డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువత రోడ్డు నిబంధనలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తుందని ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్మల, దమ్మపేట, అశ్వారావుపేట ఎసఐలు సాయి కిషోర్ రెడ్డి, యయాతి రాజు, అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ విజయ్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మొండివర్రెలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

*దమ్మపేట, జనవరి 22 (ప్రభాతవార్త):*

సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మొండివర్రె గ్రామంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు ఇన్సూరెన్స్, పొదుపు, డిజిటల్ బ్యాంకింగ్‌లపై అవగాహన కల్పించారు. అన్ క్లెయిమ్ డిపాజిట్ మనీ, సైబర్ క్రైమ్స్, సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ గురించి వివరించారు. అనంతరం గ్రామస్థుల నుండి ఇన్సూరెన్స్ అప్లికేషన్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రామిరెడ్డి, ఎసఐ సాయి కిషోర్ రెడ్డి, పంచాయతీ సర్పంచ్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

**ఎంఈఓ జి.వెంకటే రుక్కితండ పంచాయతీ**

**పాలకవర్గాన్ని సన్మానించిన ఉపాధ్యాయులు**

*కామేపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):*



ఉన్నతమైన చదువులో ఉన్నా వారి సూ చనలతో గ్రామ ప్రగతి సాధ్యమవు తుంద ని,వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకుపోవాలని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్ అన్నారు. గురువారం కామేపల్లి మండల పరిధిలో ని రుక్కితండా గ్రామంలో నూతనంగా ఏ ర్పాటు అయినా పాలకవర్గ సన్మానోత్సవ ములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గు గులోత్ రమాదేవి మాట్లాడుతూ కుటుం బం అభివృద్ధికావలన్న అది కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని ఆమె అన్నారు.గ్రామ పాలకవర్గము విద్య కోసం అధిక ప్రాధాన్యతని స్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఈ.లలిత,ఉపాధ్యాయు లు వై.శ్రీనివా సరావు,పి.రాములు,టి.వెంక న్న,ఎల్.శంకర్,ఉప సర్పంచ్ పి. సాంబయ్య,వార్డు మెంబర్లు బి.బుజ్జి. జె. కవిత,యు.నాగార్జున ,జి.కిసన్,కే. రామ్మూ ర్తి,జి.మంగ్య,అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్ స్పెక్టర్ గా మొగునూరి వినయ్ బాధ్యతలు.

*ఏన్కూరు, జనవరి 22, (ప్రభాత వార్త :*



మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన మొగునూరి లక్ష్మీ నారాయణ..సైదమ్మ దంపతుల కుమారుడు వినయ్ కొత్తగూడెంలో ఎక్సైజ్ శాఖ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.నిరుపేద మధ్య తరగతి కు టుంబంలో జన్మించిన వినయ్..చిన్నతనం నుండి కష్టపడి చదువుతూ పట్టు దలతో ముందుకు సాగి.. పిన్న వయసులోనే ఎక్సైజ్ ఎస్ఐ స్థాయికి చేరుకో వడం ఆరికాయలపాడు గ్రామానికి గర్వ కారణం గా నిలిచింది. టీ ఎస్ పీ ఎస్ సీ నిర్వహించిన గ్రూప్..2 పరీక్షల ద్వారా వినయ్ ఎక్సైజ్ శాఖ స బ్ ఇ న్ స్పె క్ట ర్ గా ఎంపికయ్యారు.నిరంతర శ్రమ..క్రమశిక్షణ..అపారమైన సహనంతో ఈ విజ యాన్ని సాధించిన వినయ్ గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రా మస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వినయ్ సాధించిన ఈ ఘనత పేద కు టుంబాల నుంచి కూడా ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చనే నమ్మకాన్ని యువ తలో కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వినయ్‌కు కుటుంబ సభ్యులు.. బంధువులు..స్నేహితులు..గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాం క్షి స్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.




## దుర్గమ్మ గట్టు, శివాలయం అభివృద్ధిపై మాట తప్పిన ఎమ్మెల్యే

*దమ్మపేట రూరల్ జనవరి 22 (ప్రభాతవార్త :*

వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన దుర్గమ్మ గట్టు, శివాలయం అభివృద్ధి పై ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు నిర్లక్ష్యం తగదని బిజెపి



నాయకులు అన్నారు. గురువారం దమ్మపేట పరిసర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన ఏళ్ల నాటి చరిత్ర కలిగిన దుర్గమ్మ గట్టు ప్రాంతాన్ని బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి సమీపిస్తున్న కనీసం నడవడానికి సరైన మార్గం లేదన్నారు. ఎంతో చరిత్ర కలిగిన దుర్గమ్మ గట్టు శివాలయం అభివృద్ధి చేస్తానని గత ఉత్సవాలలో ఇచ్చిన హామీ ఎమ్మెల్యే నెరవేర్చలేదన్నారు. తక్షణమే ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దమ్మపేట బిజెపి మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు, తంబళ్ల రవి, జిల్లా నాయకులు గుడా ముత్యాలరావు, కారం రత్నకుమారి, పల్లపు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 22 (ప్రభాతవార్త):*

మెగా రైతు మేళా, వ్యవసాయ ప్రదర్శన సందర్భంగా ఉత్తమ ప్రగతిశీల రైతు అవార్డు, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు అవార్డులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం దరఖాస్తులకు ఆహ్వానిస్తుంది. ఫిబ్రవరి 10, 11 తేదీలలో హైదరాబాద్‌లో జరుగు యూనివర్సిటీ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం పరిధిలో ఆసక్తి ఉన్న ప్రగతిశీల రైతులు, వ్యవసాయ రంగ మీడియా ప్రతినిధులు నిర్ణీత గడువు లోగ దరఖాస్తులు చేసుకోవాలని అసోసియేట్ డైరెక్టర్ ఓ ప్రకటనలో కోరారు.

## దమ్మపేట నూతన పాలకవర్గ సమావేశం

**పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం**

*దమ్మపేట జనవరి 22 (ప్రభాతవార్త*

దమ్మపేట పంచాయితీ నూతన పాలకవర్గ సమావేశం గురువారం జరిగింది. సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన జరిగిన నూతన పాలకవర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై తీర్మానం చేశారు. కాగా పాలకవర్గ సభ్యులు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యంగా వీటిలో త్రాగునీటి లీకేజీల నివారణ, నకిలీ మద్యం షాపుల నియంత్రణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు రోడ్ల ఆక్రమణల తొలగింపు, ప్రమాదకర వీధి విద్యుత్ స్తంభాల తొలగింపు వీధిలైట్ల ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం తదితర అంశాలను తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ అనుదీప్ ను కలిసిన సిరిపురం కేజీ గ్రామ ప్రజలు.

**.రెండు రోజుల్లో కలెక్టర్ అనుదీప్ సమస్యని పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు..**

**స్థానిక అధికారులకు ఫోన్ ద్వారా సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపి స్థలాన్ని మార్చండి అని ఆదేశాలు జారీ చేశారు.**

*వైరా రూరల్ జనవరి 22 ప్రభాతవార్త*

వైరా కేజీ సిరిపురం గ్రామంలో అనుమతులు లేకుండా సెల్ టవర్ నివాస గృహాల మధ్య నిర్మాణం చేపట్టారు. గ్రామ ప్రజలు సెల్ టవర్ నిర్మాణానికి నిరాకరించి నిర్మాణాన్ని నిలిపివేయాలని పలుమార్లు నిరసన తెలిపారు. ఏమి పట్టినట్టుగా సెల్ టవర్ నిర్మాణం చేపట్టారు.గ్రామస్తులు



ఆగ్రహంతో సెల్ టవర్ నిర్మాణం కోసం తీసిన గుంటలో దిగి నిరసన తెలిపారు అనంతరం స్థానిక ఎస్సై పుష్పాల రామారావు వచ్చి స్థానికులకు నచ్చచెప్పి నిర్మాణ పనుల్ని ఆపారు. అనంతరం గ్రామస్తులు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ ని కలిసి వారి గూడుని వెలవొచ్చుకున్నారు. అనంతరం కలెక్టర్ స్థానిక తాసిల్దార్ కి మరియు అధికారులకు ఫోన్లో తక్షణమే సెల్ టవర్ స్థలాన్ని మార్చండి అంటూ ఆదేశాలు ఇచ్చారు. గ్రామస్తులు కలెక్టర్ మాట విన్న వెంటనే చాలా ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు, మొరంపూడి మధు, దుప్పటి గోపి, బండ్ల అశోక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వ్యకాస క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ రామారావు

*వైరా రూరల్ జనవరి 22 ప్రభాతవా*

వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను వైరా ఎస్ఐ పుష్పాల రామారావు చేతుల



మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు, వేతనాలు పెరగాలని, గంతం కంటే మెరుగైన జీవన పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షి ంచారు. ఆకర్షణీయంగా నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించిన వ్యవసాయ కార్మిక సంఘాన్ని అభినందించారు. వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి తూము సుధాకర్, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, వైరా మండల కన్వీనర్ బాజోజు రమణ, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు కొంగర సుధాకర్, పాసంగులపాటి చలపతిరావు, కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ప్రారంభించిన కామేపల్లి సర్పంచ్

*కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:*

కామేపల్లి లో ఉపాధి హామీ పథకం పను లను సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్ గురువారం ప్రారంభించారు.కూలీలు, ము ఠా మేస్త్రీల సమక్షంలో కందకం తీత పను లను ప్రారంభించారు.అనంతరం సర్పం చ్ మాట్లాడుతూ పేదలు,కూలీలకు పని కల్పించి ఆదుకోవడం జరుగుతుందన్నా రు.పథకం ను సద్వినియోగం చేసుకోవాల ని కోరారు.ఈ సందర్భంగా ప్రాధాన్యత ప్ర కారం పనుల నిర్వహణ,వేతనాల చెల్లిం పును తదితర అంశాలను ఎఫ్ఎ వివ రించారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్ నాయక్,కూలీ లు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## వైరా బిసి బాలురు వసతి గృహాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

*వైరా టౌన్ జనవరి 22 (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఉన్న బీసీ బాలురు వసతి గృహాన్ని వైరా తాహసిల్దార్ సురేష్ బాబు తనిఖీ చేశారు.ఈ



సందర్భంగా విద్యార్థులకు వండే వంటకాలను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా వంటకు సంబంధించిన వస్తువులను ఆయన పరిశీలించి విద్యార్థులను వంట ఏ విధంగా ఉంటుంది అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి తాహసిల్దారు సురేష్ బాబు భోజనం చేశారు .ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగిందని విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా భోజనం మంచిగుందా లేదని తెలుసుకోవడం చేస్తున్నట్లు జరిగిందని ఈ నివేదికను జిల్లా కలెక్టర్ పంపుతమని తెలిపారు.

## గ్రామ సమాఖ్యలకు ప్రత్యేక బిల్డింగులు..

**తీరనున్న డ్వాక్రా మహిళల కష్టాలు..**

*కొణిజర్ల జనవరి 21 ప్రభాత వార్త:*

డ్వాక్రా మహిళా సంఘాల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. వారిని బలోపేతం చేసే సదుద్దేశంతో రాష్ట్రంలో అన్ని డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో గల గ్రామ సమాఖ్యలు ప్రత్యేక వసతులతో కూడిన



బిల్డింగులను ఏర్పాటుకు ఆయా మండలాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినారని స్థానిక కొణిజర్ల మండల డ్వాక్రా సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల పర్యవేక్షణ అధికారి (ఏపీఎం ) చిన్న వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొణిజర్ల మండల పరిధిలో 43 గ్రామ సమాఖ్య సంఘాలు ఉండగా వాటి పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామ సమాఖ్యలకు ప్రత్యేక సదుపాయాలతో బిల్డింగు ఏర్పాటు చేస్తున్నామని. ఆయా సమాఖ్యలు వారి గ్రామ కంఠం పరిధిలో 200 గజాలు ప్రభుత్వ భూమి కేటాయించి,అందుకు సంబందించిన గ్రామ సర్పంచ్ ద్వారా ఆధ్వర్యంలో పంచాయతీ తీర్మానం చేసుకొని మండల డ్వాక్రా అధికారికి అందించాలని, ఇప్పటికే 15 గ్రామ సమాఖ్యలు వారి వారి తీర్మానాలను సమర్పించడం జరిగిందని, ఈ నెల 30 వరకు మిగిలిన వారందరూ స్థలం, సేకరణ, తీర్మానాలు పూర్తి చేయాలని తెలిపారు.




## సీఎం కప్ 2026 క్రీడలు ప్రారంభించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్.

*వైరా రూరల్ జనవరి 22 ప్రభాతవా*

వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామ సర్పచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సీఎం కప్ పోటీలను ప్రారంభించి పోటీలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ శెట్టిపల్లి



శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో క్రీడారంగంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులను గుర్తించడం జరుగుతుంది.వారి ప్రతిభను గుర్తించిన అనంతరం నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయిలో,రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేసి వారిని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకు వెళ్లడనికి సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మట్టురి వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ పుష్పవతి,మాజీ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు, కామినేని శ్రీనివాసరావు,దరిపల్లి నారాయణ, నాంచారీ,తిరపతిమ్మ, కాటమ్మ,మున్నా,పంచాయతీ కార్యదర్శి నాగ శేష రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణమ్మ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం సూర్య కుమారీ, పీటీ సభాన,గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం హాజరుకానున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమాం

*వైరా టౌన్ జనవరి 22 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నేడు టిఆర్ఎస్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహించినట్లు వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి విలేకరుల సమావేశంలో గురువారం టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కట్టా కృష్ణార్జునరావు స్వగృహంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ఉన్న టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని పార్టీ దిశా నిర్దేశాన్ని పువ్వాడ అజయ్ నిర్ణయిస్తారని తెలిపారు. ఉదయం 10:00 సమయానికి ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రభుత్వానికి....ప్రజలకి మధ్య వారధి పత్రిక...

**- క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ ప్రముఖులు**

**సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి...**



**సత్తుపల్లి జనవరి 22 ప్రభాతవార్త :** ప్రభుత్వానికి ప్రజలకుమధ్య పనిచేసే వారధి లాంటిది పత్రిక అని జిల్లా కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి ఏంసూ రూమండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల చంద్రశేఖర రెడ్డి లు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం వార్త జాతీయ దినపత్రిక 2026 క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని పలు సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి చేరవేయటంలో వార్త పత్రిక శక్తివంచ నా లేకుండా కృషి చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సూరు మాజీ సర్పంచ్ డి అశోక్, సర్పంచ్ ఫక్రుద్దీన్, లింగపాలెం ఉప సర్పంచ్ గన్నేని సురేష్, సత్తుపల్లి ఆర్సి ఇన్చార్జి చక్రపు త్రిమూర్తులు , తదితరులు హాజరయ్యారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి**

పెనుబల్లి, జనవరి 22, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పెనుబల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 100 కళ్యాణ లక్ష్మి ,1 షాదీ ముబారక్, 32 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాగమయి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి నిరూపించిందన్నారు. పేద తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి భారం కాకుండా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అండగా ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, రుణమాఫీ, రైతు బోనస్, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాబోవు జడ్పిటిసి ఎంపిటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల్లో నిత్యం ఉండే.. గెలుపు గుర్రాలకి అవకాశం...

**- సర్వేలు ఆధారంగా అభ్యర్థులు ఎంపిక...**

**- పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై చర్యలు...**

**- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు...**



**సత్తుపల్లి జనవరి 22 ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికలలో ప్రజల మధ్య నిత్యం ఉండే గెలుపు గుర్రాలకి సర్వేలు ఆధారంగా టిక్కెట్లు ఇచ్చి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వెల్లడించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశంలో ఎమ్మెల్యే పై విధంగా అన్నారు. సీటు ఎవరికి వచ్చిన వర్గ బేధాలు లేకుండా ఐక్యతగా ఉండి గెలుపు కోసం కలిసి పనిచేయాలని కార్యకర్తలను నాయకులను ఎమ్మెల్యే కోరారు. తన ఎమ్మెల్యే ఎన్నికలలో ఒక సీటు కోసం ఎంతోమంది ప్రయత్నం చేశారు, సీటు ఒకరికే వస్తుంది కానీ గెలుపు ముఖ్యం అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీటు రాలేదని ఎవరో నిరుత్సాహ పడాల్సిన పనిలేదని, కాంగ్రెసులో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తులో చాలా అవకాశాలు వస్తాయని ఉదాహరణకి డాక్టర్ మట్ట దయానంద్ కి సీట్ రాకపోయినా ప్రజల మధ్య ఉండి పని చేస్తున్నారు కాబట్టే నాకు ఎమ్మెల్యే సీటు దక్కిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి ఇంటికి 2, లేదా3 పథకాలు అందిస్తున్నామని ఇట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి వ్యతిరేకంగా చేస్తే సస్పెన్షన్... డిసిసి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నో తప్పిదాలు జరిగాయని రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిస్తే అలాంటి వ్యక్తులపై సస్పెన్షన్ వేటు వేయటమే కాకుండా వారికి పార్టీలో భవిష్యత్తు ఉండదని డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థలలో జరిగిన తప్పిదాలను ఇప్పటికే పోలీసు ఇంటిలిజెన్సు లు ఆరా తీస్తున్నాయని ఈసారి అలాంటి జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలోని సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలోని ఐకమత్యంగా ఉండి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కేంద్రంలో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని చూస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ పథకం కోసం పోరాటం చేస్తుందని, దీనికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఈనెల 26వ తేదీన తీర్మానాలు చేయాలని ఆయన సూచించారు. అదేరోజు ప్రతి గ్రామంలో జెండా పండుగను పార్టీ కార్యకర్తలు నాయకులు నిర్వహించాలని నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు. నియోజకవర్గంలోని సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మంగా తీసుకొని నూటికి నూరు శాతం అన్ని వార్డులు గెలిపించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయకుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎప్పటినుండో ఎదురుచూస్తున్న నిరుపేదలకు నియోజకవర్గంలో తొలిదశలో 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, మరలా అదనంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా మరో 500 ఇల్లు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయించి పేదలకు ఇవ్వటం జరిగిందని, గత ప్రభుత్వంలో ఒక్కఇల్లు కూడాను ఇవ్వలేనటువంటి పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ అన్నారు. గత ఎమ్మెల్యేగా ఉండి సైలో బంకర్నే కిష్టారం ఊరు పక్కన కట్టించి ఇప్పుడు ఆ గ్రామం కాలుష్యంలో ఉందని బుధవారం సింగరేణి కార్యాలయం ముందు ధర్నా చేయటం సిగ్గు సేటు అని మాజీ ఎమ్మెల్యే సండ్రపై డాక్టర్ మట్టా దయానంద్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, ఏం సూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, తోట సుజలా రాణి,చల్లగుల్లనరసింహారావు,నరుకుల్లా అప్పారావు, దొడ్డ శ్రీనివాసరావు, మొరిశెట్టి సాంబశివరావు, సర్పంచులు నరుకుల్లా రాజేశ్వరి, కాకర్ల రేవతి, ధారావత్ సునీత, ఫక్రుద్దీన్, తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరైన వారిలో ఉన్నారు.

## మామిడి తోటలపై యాజమాన్య పద్ధతులు పాటించాలి

**కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న రైతులకు మామిడి సాగు పై యాజమాన్య పద్ధతులను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పూత సంతృప్తికరంగా ఉందని ప్రస్తుతం చాలావరకు చెట్లు పూర్తిగా కోత దశలో ఉన్నాయని ఈ దశలో రైతులు చేపట్టే యాజమాన్యంపైనే పంట దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్ రైతులకు సూచించారు మామిడిలో పిందెలు ఏర్పడి పెరిగే దశలో చెట్లు సైజును బట్టి యూరియా పోటాష్ ఎరువులను క్రమ పద్ధతిలో వేసుకోవాలని అప్పుడే నాణ్యమైన అధిక దిగుబడి వస్తాయని వివరించారు .కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం రైతులకు మామిడి తోటలలో ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతులను కలిసిన సింగరేణి ఏరియా వైస్ ప్రెసిడెంట్..

**సత్తుపల్లి జనవరి 22 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా బి కోటేశ్వరరావు నూతనంగా నియమించటంతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లను గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను కోటేశ్వరరావు శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ, యూనియన్ బలోపేతానికి తను ఎంత గానో కృషి చేస్తాను అని కార్మికులకు ఎటు వంటి సమస్య వున్న తన సమస్య గా భావించి వెంటనే దానిని పరిష్కారించటానికి కృషి చేస్తాను ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ యొక్క వైస్ ప్రెసిడెంట్ నియమించిన టు వంటి ఐ ఎన్ టీ యూ సి ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి కి, సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ కి, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ కి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో



మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సెంట్రల్ సెక్రటరీ, జె వి ఆర్ ఓసీ పిట్ సెక్రటరీ రామారావు,డి యల్ ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, ఆర్గనై జింగ్ సెక్రటరీ నాగేంద్ర, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఐ వీ రెడ్డి, గాలివెంకటేశ్వర్లు,సతీష్, శ్రీకాంత్, రాము,షాట్రక్ బాబు,బాలకృష్ణ, అశోక్,బాజి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

**కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త:**

మండల ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత గురువారం గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల లను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పరిసరాలు పరిశుభ్రత విద్యాభివృద్ధి బాలికలకు ప్రత్యేక తరగతులు వ్యక్తిగత పరిశుభ్రత పై తనిఖీలు సలహాలు సూచనలు చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు విద్యార్థిని విద్యార్థులు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రిక పాత్ర కీలకం:

### పాలేరు మాజీ ఏ మ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.

### వార్త నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ...

*తిరుమలాయపాలెం, జనవరి 22(ప్రభాత వార్త)*

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర గణనీయమైనదని బిఆర్ఎస్ పార్టీ పాలేరు ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి,



పేర్కొన్నారు. గురువారం ఆయన బచ్చోడు గ్రామం లో వార్త జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల యొక్క పాత్ర చాలా కీలకమైందని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అలాగే పత్రికలకు స్వేచ్ఛ చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వార్త యజమాన్యానికి విలేకరులకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త విలేఖరి గుజ్జా రామకృష్ణ, బిఆర్ఎస్ బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, రాజారం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సీనియర్ కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్త రామదాసు జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం అధ్యక్షులు సాధు రాధాకృష్ణమూర్తి వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :*

ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్, జిల్లా పాలన యంత్రాంగం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని భక్త రామదాసు విద్యుత్ కళాపీఠం అధ్యక్షులు సాదు రాధాకృష్ణమూర్తి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో సాదు రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన భక్త రామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గౌరవ అతిథులుగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన చెప్పారు. అనంతరం, భక్త రామదాసు నవరత్న కీర్తనల గానం, సంగీత, నృత్య కార్యక్రమాలు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు భక్త రామదాసు కీర్తనలు గానం, సంగీతం నృత్య కార్యక్రమాల తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉత్సవాలలో భక్తులు సంగీత అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం సభ్యులు పాల్గొన్నారు.



## నీటిని పునరుద్ధరించిన గ్రామపంచాయతీ ఇంటి అవసరాలకే వినియోగించాలి;;

### సర్పంచ్ బాలు నాయక్

*కారేపల్లి జనవరి 22 ప్రభాతవార్త*

మిషన్ భగీరథ నీరు సరఫరాలో అంతరాయం కలగడంతో గ్రామపంచాయతీ లో కేవలం ఇంటి అవసరాలకు వినియోగించేలా తాత్కాలికంగా నీటి సరఫరా పునరుద్ధరించామని రా ఓజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ తెలిపారు. రామోజీ తండా రావోజితండ గ్రామపంచాయతీలో, గురువారం మాట్లాడుతూ రైల్వే ట్రాక్ దగ్గర రోడ్డు మరమ్మత్తులు చేయడంతో, మిషన్ భగీరథ పైప్లైన్ పగలటం జరిగింద



అన్నారు. దీంతో రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. అయితే మల్లన్న గూడెం హేబిటేషన్లో బావి ద్వారా సరఫరాయేనీరు, ఫ్లోరైడ్ ఉండటం వలన, గత మూడు నెలల నుండి నీటిని సరఫరా చేయడం దీంతో మిషన్ భగీరథ నీరు మాత్రమే ఇవ్వటం జరుగుతుంది. అన్నారు. ప్రస్తుతం అది రిపేరులో ఉన్నందున గ్రామ ప్రజలు, విజ్ఞప్తి మేరకు, మల్లన్న గూడెం బావిలో ఉన్న నీరును ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ఏ ఈ కి బుధవారం నీటిని పరీక్షల నిమిత్తం పంపగా ఆ నీరు ఇంటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, త్రాగటానికి ఉపయోగించకూడదని, నివేదిక వచ్చినట్టు తెలిపారు. ఈ విషయమై మండల పంచాయతీ అధికారికి తెలపడంతో వారి ఆదేశాల ప్రకారం, పంచాయితీలో మైకు ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు తెలియపరచి నీరు, క్లోరినేషన్ చేసి వదలటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డు మెంబర్ రామమూర్తి, ఉపాధి హామీ పథకం మేటు నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ సిబ్బంది రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## నేడు జూనియర్ కళాశాల యాన్యువల్ డే,స్పోర్ట్స్ డే

*కారేపల్లి జనవరి 22 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శుక్రవారం పేరెంట్స్ కమిటీ మీటింగ్ యాన్యువల్ డే స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏం విజయ కుమారి తెలిపారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గురువారం మాట్లాడుతూ సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు అన్నారు. కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు కళాశాలకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పేరెంట్స్ కమిటీ సమావేశానికి తల్లిదండ్రులను తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భవితను నిర్ణయించే ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తేనే ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరుకో గలుగుతారని అన్నారు. ఇటీవలే వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో కళాశాలకు అభివృద్ధి పనులు తీసుకొచ్చి కొంతమేర పూర్తయ్యాయన్నారు. మిగతా నిధులు విడుదల చేస్తే విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూర్తాయన్నారు. ఇతర మండలాల నుంచి విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొంది మంచిగా రాణిస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించామని గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.






## రామదాసుకు పట్టువస్త్రాలు సమర్పించిన పదవ తరం వారసులు

*నేలకొండపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:*

ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు జరుగునున్న శ్రీ భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం భక్తరామదాసు పదవ



తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు భక్త రామదాసు ధ్యాన మందిరం నందు పట్టు వస్త్రాలను సమర్పించారు. తొలుత కంచర్ల శ్రీనివాసరావు దంపతులు భక్త రామదాసు ధ్యాన మందిరం నందు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, భక్త రామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమితి రమేష్ కు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు పట్టు వస్త్రాలను అందజేశారు. స్థానిక భక్త రామదాసు ధ్యాన మందిరం నందు ప్రతీ ఏడాది జరిగే భక్త రామదాసు జయంతి ఉత్సవాలకు రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించటం అనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ృ, భక్త రామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కూరాకుల ప్రమీల, సామాల కోటేశ్వరరావు, బ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంగువ రామకృష్ణ, గ్రామ పెద్దలు పసుపులేటి ఉపేందర్, కూరాకుల నాగేశ్వరరావు, చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

### వీటీజీ.. సెట్ 2026 అప్లికేషన్ గడువు పొడిగింపు

*.ఏన్కూరు,జనవరి 22, ప్రభాత వార్త :*

రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలోకి ప్రవేశం పొందేం దుకు నిర్వహించనున్న వీటీజీ..సెట్ 2026 ఎంట్రన్ ప్రవేశ పరీక్షకు సంబంధిం చి గడువు పొడిగించినట్లు ఏన్కూరు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పా ఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు తెలిపారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఏనుకూరు గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు విలేఖరులతో మాట్లాడుతూ..ప్రస్తుతం నాలుగోవ తరగతి చదువుతున్న విద్యార్థులు..ఈ ప్ర వేశ పరీక్షకు అర్హులని ఆయ న పేర్కొన్నారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈనె ల 25వ తేదీలోగా తప్పని సరిగా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.ఇప్పటికే అప్లికేషన్ నమోదు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తు లలో ఉన్న పొరపాట్లను సవరించుకునేందుకు ఈనెల 25 తేదీ వరకు గడువు గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వి వరాలు..అర్హతలు..దరఖాస్తు విధానము తదితర సమాచారము కొరకు అధి కారక వెబ్ సైట్ లో అందు బాటులో ఉందని..సందేహాల నివృత్తి కోసం సమీ ప గురుకుల పాఠశాలలను సంప్రదించవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ వేము రా జు సూచించారు.



# గర్భస్థ, లింగ నిర్ధారణ చట్ట రిత్యా నేరం



**ప్రతి 3నెలలకు ఒకసారి స్కానింగ్ సెంటర్ల తనిఖీ**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిఖారి డాక్టర్ డి. రామారావు**

**ఖమ్మం వైద్య విభాగం, జనవరి 22(ప్రభాతవార్త)**

గర్భస్థ, లింగ నిర్ధారణ చట్ట రిత్యా నేరమని అలాంటి స్కానింగ్ సెంటర్ తమ దృష్టికి వస్తే చట్ట రిత్యా తగిన చర్యలు తీసుకుంటామని,ప్రతి 3నెలలకు ఒకసారి స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహిస్తామనిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిఖారి డాక్టర్ డి. రామారావు అన్నారు. గురువారం స్థానిక డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రామారావు అధ్యక్షతన పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. ( గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ) చట్టం-1994, నిబంధనలు-2006 కు సంబంధించిన జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించారు. 20012026 నాటికి జిల్లాలో పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం కింద స్కానింగ్ సెంటర్ల కొత్త నమోదు, రినివల్ , ఉద్యోగుల పేర్ల మార్పులు, తొలగింపులకు సంబంధించిన మొత్తం 24 దరఖాస్తులు అందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వివరాలను చదివి వినిపించారు. అందుకు సంబంధించిన జాబితాను సమావేశంలో పాల్గొన్న సభ్యులం దరికీ కాపీలను అందించారు.స్కానింగ్ మెషిన్ల కంపెనీ, మాడల్, సీరియల్ నంబర్ ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని, స్కాన్ యంత్రాల స్థలాన్ని మార్పు చేయరాదని స్పష్టంగా తెలిపారు. మొబైల్ స్కానింగ్ మెషిన్లను వాడడం నిషేధమని , ఎక్క డైనా తనీఖీలు చేసినప్పుడు సీరియస్ గా మొబైల్ స్కానింగ్ మెషిన్లను తరలిస్తున్నది గమనించి వాటిని చట్టం ప్రకారం పోలీస్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలనీ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రా లలో ఖిఇచట లింగ నిర్ధారణ పయిక్షలు చేయ బడవు. చేసినచో చట్టరీత్యా శిక్షార్హులు ఖి అని నోటీసు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేకపోతే అది నిబంధనల ఉల్లం ఘనగా పరిగణించబడుతుందని హెచ్చరించారు. రేడియాలజీ విభాగానికి సంబంధించిన సభ్యులను ఆయా సంఘాల ద్వారా మాత్రమే చేర్చాలని సమావేశంలో సూచించారు. పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా బాలికల హక్కులను కాపాడడం, లింగ నిష్పత్తి మెరుగు పరచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్పష్టం చేశారు. అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ, డా.చందు నాయక్, డా. కె. మాధవి డి.జి.ఓ, ఐ.ఎం.ఎ. ప్రెసిడెంట్ డా. ఎస్. రేష్మ బేగం, హెచ్.ఓ.డి. డా.. బి. బాబు రత్నాకర్, డి.పి.ఆర్.ఓ. ఎం.ఎ. గౌస్, డా. ఆర్. సురేఖ, డి. హెచ్.డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.లు డా. వేణుమాధవ రావు, డా. ప్రదీప్ బాబు ,ఈ.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, డెమోవి.. సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ ఎన్నికలపై సామాజిక వర్గాల అలక

**సుదీర్ఘ కాలంగా మాకేం న్యాయం జరగలేదంటూ ఆవేదనలు**

**మున్సిపల్ పీఠం మాకే ఇవ్వాలంటూ గ్రూపులు కడుతున్న వైనం**

**ఇదే అదునుగా గోడ మీద పిల్లుల వలె ఒకరిద్దరి తీరు**

**మధిర, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి ఇప్పటికే రిజర్వేషన్ లు ప్రకటితం కావడంతో రాజకీయ పార్టీల వారీగా అభ్యర్థుల ఎంపికకు కసరత్తు కొనసాగుతోంది. మరోపక్క వెలువడిన రిజర్వేషన్లు కొంతమందికి మోదంగా మరికొంతమందికి ఖేదంగా మారై మారాయి అని చెప్పడంలో సందేహం లేదు. ఎంతోకాలంగా రాజకీయ రంగంలో కొనసా గుతూ పార్టీ జెండా పట్టుకొని అహర్నిశలు పనిచేసిన క్యాడర్ నాయకులు అంది వచ్చే స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ సత్తాను చాటేందుకు సిద్ధపడటం పరిపాటి. ఇలాంటి ఆశల పల్లకిలో ఉన్న అనేకమందికి ఆశనిపాతంగా రిజర్వేషన్లు వారి కి ప్రతి బంధకంగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితి మధిర మున్సిపాలిటీ లో నెలకొంది. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని హంగులు ఉన్న నాయకులు ఎన్నికల్లో తమ సత్తా చాటడంతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని దక్కించుకోవాలన్న ఆలోచన లతో కలలుగన్న పలువురి కలలు చెరిగిపోయాయి. జంబ్లింగ్ విధానంలోలా దశాబ్ద కాలం తర్వాత వార్డుల రిజర్వేషన్లు ఒక్కసారిగా మారిపోవడంతో వీరి ఆశల ఆకాంక్షలు నెరవేర్చుకునే పరిస్థితి అల్లంత దూరాన మరో వార్డులలో కనిపిస్తుండడం ఆ వార్డుల్లో పోటీ చేసేందుకు అవకాశం వస్తుందో రాదో అన్న సందేహాలు పలువురు ముఖ్య నాయకుల నుదిటి రాతలు నిర్దేశించేదిగా మారాయి. మధిర మున్సిపల్ చైర్పర్సన్ స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రధానంగా ఓసి లుగా ఉన్న కమ్మ రెడ్డి వెలమ ఆర్యవైశ్య బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు అంది వచ్చిన అవకాశాన్ని గుప్పిట పట్టుకోవాలని చూసే పరిస్థితి సహజంగా మారింది. అయితే గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్ మేరకు ఈ విడత కూడా 2018లో కొనసాగించిన రిజర్వేషన్లే ఉంటాయన్న ఆలోచనలతో ఉన్న పై సామాజిక వర్గాల నాయకులకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు కార్పొరేషన్లలో పలు మున్సిపాలిటీల విలీనం కొత్త కార్పొరేషన్ ఏర్పాటు తదితర అంశాల నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో రిజర్వేషన్లు మార్పు అనివార్యమైంది. ఈ విషయం ఆహనా పెళ్ళంట సినిమాలో సన్నివేశంలా కోడిని వేలాడేసుకుని ఫంక్షన్‌లో బిరియాని తిన్నట్లుగా ఊహించుకునే పరిస్థితి కి మారింది. ప్రధానంగా మరోమారు మహిళా మణికే చైర్పర్సన్ స్థానం దక్కనుండడంతో నాయకులుగా ఉన్నవారు తమ అదృష్టం టాస్ రూపంలో చేజారిపోయిందన్న ఆందోళన చెందుతున్నప్పటికీ తమ జీవిత భాగస్వామిని ఆ స్థానంలో కూర్చోబెట్టి పరోక్షంగా పదవిని అనుభవించాలని చివరి ఆశలుతో కలలు గంటున్నవారు ఆ కలలను సహకారం చేసుకునేందుకు బీఫాంలో దక్కించుకోవాలని శత విధాల ప్రయత్నాలు చేస్తున్నారు అధికార కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ పోటీ తీవ్రంగా ఉండగా ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ లో కొంత స్తబ్దత నెలకొంది. అయితే ప్రధానంగా చైర్పర్సన్ల ఎంపిక స్థానాలుగా ఉన్న జనరల్ మహిళ వార్డులలో ఆ పార్టీ బలమైన ప్రత్యర్థులను నిలిపేందుకు తొలి అడుగును పూర్తి చేసింది. అధికార పార్టీ ఇప్పటికీ క్షేత్ర స్థాయిలో సర్వేలు నిర్వహించి ఆశావాహుల జాబితాలు సిద్ధం చేసుకుంది అయితే మారిన రిజర్వేషన్లు నాయకులకు స్థానభ్రంశం కలిగించేవిగా ఉండడంతో స్థానిక వార్డుల వారీగా నెలకొన్న లోకల్ ప్రియారిటి అంశం సందిగ్ధతకు తెరతీసే అంశంగా మారింది.

### సుదీర్ఘకాలంగా మాకు జరిగింది శూన్యం

కాంగ్రెస్ పార్టీకి తొలి నుండి మద్దతుగా నిలుస్తున్న సామాజిక వర్గాలుగా ఉన్న తమకు సముచిత స్థానం దక్కడం లేదని కమ్మ ఆర్యవైశ్య రెడ్డి సామాజిక వర్గాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికైనా సుదీర్ఘకాలం తర్వాత వచ్చిన అవకాశంలో భాగంగా చైర్పర్సన్ పదవి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని లేనిపక్షంలో అసంతృప్తిని ఓటు బదలాయింపు ద్వారా కాంగ్రెస్ పార్టీ తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతుందని పలువురు ముఖ్య నేతలు ప్రత్యక్షంగా పరోక్షంగా హెచ్చరికలు చేయడం పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. దీనికి తోడు పుండు మీద కారం చల్లిన విధంగా రిజర్వేషన్లు కూడా సానుకూలంగా రాని పరిస్థితుల్లో జనరల్ స్థానాల్లో రిజర్వేషన్లు అనుకూలించిన మేరకు తమకు కేటాయింపులు చేయాలని నాయకులు కోరుతుండడం కాంగ్రెస్ పార్టీకి కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదే అదునుగా రాజకీయ చదరంగంలో మిత్రులు శత్రువులు శాశ్వతం కాదన్న నానుడికి దగ్గరగా కొంతమంది నాయకులు వైరి కూటమి తో చీకటి బేరాలు ఏర్పాటు చేసుకుంటూ క్యాంపు రాజకీయాలను కూడా కొనసాగిస్తున్న పరిస్థితి ఇటీవల వెలుగు చూస్తున్నాయి. మధిర మున్సిపాలిటీ ఎన్నికలు చాటలో బియ్యం పోసి కోళ్లకు పంచాయతీ పెట్టినట్లుగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సామాజిక వర్గాల వారీగా కొత్త పాత నాయకుల మేలి కలయికలతో వ్యూహ ప్రతి వ్యూహ పథక రచన కొనసాగుతుండడం కనిపిస్తోంది. ఒకవైపు అధినాయకుడుగా ఉన్న డిప్యూటీ సీఎం కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ఈ విడత ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామన్న పిసిసి నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చేసిన ప్రకటన తాలూకు భరోసా కొంతమందికి న్యాయం జరుగుతుందన్న ఆశలు కలిగిస్తుండగా మరి కొంతమంది నమ్మి పార్టీ మారి వస్తే తమకు నష్టం జరుగుతోందని ఆరోపణలతో కూడిన ఆవేదనలు వ్యక్తం చేయడం గమనార్హం. టిక్కెట్టు రాకుంటే గోడ దూకేందుకు సిద్ధంతమకు పోటీ చేసే అవకాశం కల్పించుకుంటే అవకాశం ఇచ్చే పార్టీ పక్షాన చేరి సత్తా నిరూపించుకునేందుకు కూడా కొంతమంది వ్యక్తులు నాయకులు పరోక్ష సంకేతాలను ఇవ్వడం వెలుగు చూస్తున్న సంఘటనలు. ఫస్ట్ గెలవడం ముఖ్యం ఆ తర్వాత వీరు వారు కావచ్చు వారు వీరు కావచ్చు అన్న రీతిలో సంఖ్యలు అంకెలు లంకెలను వేస్తూ చదరంగం ఆడేందుకు సిద్ధపడుతున్న పరిస్థితి నోటిఫికేషన్లు వెలువడిన అనంతరం వెలుగు చూసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సింగరేణిలో వరుస ప్రమాదాలు

**ఓసి 2 లో ఢీకొన్న దంపర్లు**

**ఓసి 4 లో క్రేన్ బ్రేక్ ఫెయిల్**

**గాయాలతో బయట పడ్డ కార్మికులు**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త, జనవరి 22**

సింగరేణి సంస్థలో చోటు చేసుకుంటున్న వరుస ప్రమాదాలు కార్మిక వర్గాన్ని ఆందోళన గురి చేస్తున్నాయి.గురువారం మొదటి షిఫ్ట్ లో 40 టన్నుల సామర్థం కలిగిన క్రేన్ అకస్మాత్తుగా బ్రేకులు ఫెయిల్ అవడంతో క్రేన్ ఆపరేటర్ తన ప్రాణాలు కాపాడుకుకునేందుకు క్రేన్ పై నుంచి దూకేశాడు. ఈ ప్రమాదంలో సీనియర్ ఈ పి ఆపరేటర్ వెంకటేశ్వర రావు గాయాల పాలయ్యాడు. విధి నిర్వహణలో భాగం గా గని ప్రాంతంలో విద్యుత్ స్తంభాల తొలిగింపు కు క్రేన్ ఉపయోగిస్తుండగా వాహా నం బ్రేకులు ఫెయిల్ అవడం స్టీరింగ్ మొరాయించడంతో తప్పని పరిస్థితుల్లో తన ప్రాణాలు కాపాడు కునేందుకు క్రేన్ పై నుంచి దూకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్రమత్తమైన తోటి కార్మికులు గాయాల పాలైన ఆపరేటర్ ను ఏరియా ఆస్పత్రి కి తరలించారు. సరిగ్గా మూడు రోజుల ముందు మణుగూరు ఏరియాలోని ఓసి2 గని హాల్ రోడ్ లో రెండు భారీ డంపర్లు ఎదురెదురుగా ఢీకొనడం తో భారీ ప్రమాదం తప్పింది. వరుస ప్రమాదాలతో ఏరియా కార్మికులు ఆందోళన చెందుతుండగా యా జమాన్యం ఈ ప్రమాదలపై నోరు మెదపడం లేదు ఏడాదికి పలుమార్లు రక్షణ వా రోత్సవాల పేరిట లక్షలు తగలేస్తున్న సింగరేణి యాజమాన్యం కాగితాల్లో కార్మిక సంక్షేమం, భద్రత పై తీర్మానాలు చేసుకుంటూ కాలం గడిపేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన ప్రతి సందర్భం లోను కార్మిక సంఘాలు పెద్ద పెట్టున నిరసన తెలుపుతూ యాజమాన్యంపై విరుచుకు పడటం తప్ప మరుసటి రోజు ఆ ఊసు కుడా ఎక్కడా ఎత్తరు. చిత్తశుద్ధి లేని సింగరేణి రక్షణ చర్యల మూలంగా కార్మిక ప్రాణాలకు గను ల్లో భద్రత లేకుండా పోయిందని కార్మికులు వాపోతున్నారు. ఓసి 2,ఓసి4 గనుల్లో జరిగిన ప్రమాదాలకు కారణాలుఅన్వేషించి చర్యలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు

## ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది..

**పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం**

తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అందులో భాగంగా ముందుగా కారేపల్లి మండల వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతుల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్ తదితరులు ఉన్నారు.

# మహిళా హక్కుల కోసం ఐక్య పోరాటాలు...

## - స్త్రీ అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి

## - మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి

## - ప్రసంగించిన మహిళా ప్రముఖులు

## - మహాసభల విజయవంతనికై ఐద్వా ఆధ్వర్యంలో 2 కె రన్

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** మహిళా హక్కుల కోసం ఐక్య పోరాటాలను అఖిలభారత మహాసభలలో రూపొందించబోతున్నామని కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అఖిలభారత 14వ మహాసభ విజయవంతని కాంక్షి స్తూ గురువారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టూ కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి ౖ అధ్యక్షతన జరిగిన సభలో మందలపు జ్యోతి మాట్లాడారు. ఈనెల 25 నుండి 28 తారీకు వరకు హైదరాబాదు నగరంలో జరిగే అఖిలభారత మహాసభలలో భవిష్యత్తు ఉద్యమాలపై పలు తీర్మానాలు చేబోతున్నామని అన్నారు. ఉద్యమాల పురిటి గడ్డ తెలంగాణలో మల్లు స్వరాజ్యం చిట్యాల ఐలమ్మ వంటి ఎందరో మహిళ యోధులు నిర్వహించిన పోరాటాలు స్ఫూర్తితో మహిళా సంఘం మహాసభలను విజయవంతం చేస్తామని అన్నారు. దేశంలో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి మహిళలపై దాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని మహిళల వస్త్రధారణ పై సామాజిక మాధ్యమాల ద్వారా విష ప్రచారాన్ని నిర్వహిస్తూ మహిళలను అఘోరపరుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## - స్త్రీ అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి

## - ప్రసంగించిన మహిళా ప్రముఖులు


మహిళాభివృద్ధి తోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు పిన్నింటి కమల రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వి.వరలక్ష్మి ౖ, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టి లలిత అన్నారు. ఐద్వా అనేక సందర్భాలలో మహిళలకు అండగా నిలబడి అనేక పోరాటాలను నిర్వహిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో జరిగే మహాసభలు విజయవంతం కావాలని ఆ మహాసభలలో మహిళ సమస్యలపై విస్తృతమైన చర్చలు జరగాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం జరిగే ప్రతి కార్యక్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేయాలని కోరారు. నేటి సమాజంలో మహిళను ఒక ప్రచార వస్తువుగా చూస్తున్నారని ఇది సరైన కాదని మహిళల మనోభావాలను కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాలలో మాట్లాడటం సరైనది కాదని అన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు ఇచ్చిన స్వేచ్ఛ హక్కులను సైతం కొందరు కాలరాస్తున్నారని వ్యక్తం చేశారు. ఈ మహాసభల విజయవంతం కాక్షిస్తూ ఐద్వా జెండాని జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి ఆవిష్కరించగా 20 వార్డు సభ్యురాలు ఇరుప అనసూయ జిల్లా ఉపాధ్యక్షురాలు నాదెండ్ల లీలావతి జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి ఎర్రంశెట్టి పూర్ణిమ పట్టణ నాయకులు ఉస్తేల జ్యోతి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి గజ్జల కృపావతి కొమరం రుక్మిణి కనక శ్రీ గోవర్ధన ఝూన్సీ సీత స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

కారేపల్లి జనవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందాడు. దీంతో



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు గురువారం కారేపల్లిలోని జడల నివాసానికి చేరుకొని చిత్రపటానికి నివాళులర్పించి సతీమణి మాజీ ఎంపిటిసి జడల వసంత, కుమారుడు జడల కళ్యాణో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, గొట్టేటి మాధవరావు, వాకధాని కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్, కోటా చారి, డొంకెన రవీందర్, సోమందుల నాగరాజు, గంగరబోయిన సత్యం, ముజ్జు, పేర్ని వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శ్రీకాంత్ ఉన్నారు.

# కుటుంబానికి బాసటగా బి ఆర్ఎస్‌రాజ్యసభ సభ్యులు వద్దిరాజు,మాజీ

కారేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:

పార్టీ ఉన్నతికి విశిష్ట సేవలు అందించిన కృష్ణారెడ్డి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని రాజ్యసభ సభ్యులు వ ద్దిరాజు రవిచంద్ర ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి స్వగ్రామమైన



గాదెపాడుకు వారిద్దరు వేరువేరుగా చేరుకొని భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, టిఆర్ఎస్ జిల్లా యూత్ విభాగం నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ధరావత్మంగీలాల్, అడప పుల్లారావు, బానోత్ దేవుల నాయక్, హనుమకొండ రమేష్, కొండబోయిన నాగేశ్వరరావు, తాత వెంకన్న, బానోత్ రాందాస్, గడిపర్తి వీరన్న, నానబాల మల్లయ్య, సత్యనారాయణ, పంతులు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో నిధులు తీసుకువస్తా

## పొన్నెకల్లు పంచాయితీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

## తొలి పాలకవర్గ సమావేశంలో సర్పంచ్‌గుగులోత్ భూమి

కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పొన్నెకల్లు పంచా యతీ సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మెరు గైన మౌలిక సదుపాయాలు కల్పించేందు కు అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ గుగులోత్ భూమిక అన్నారు. గురువారంస్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పాలక వర్గం ఎన్నికైన తర్వాత మొదటి సమావేశం నిర్వహించారు. స మావేశంలో గ్రామంలో కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు, పలు అభివృద్ధి ప నులను గుర్తించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూమిక మాట్లాడు తూ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనక య్య దృష్టికి సమస్యలను తీసుకెళ్లి నిధు లను తీసుకొస్తామని అన్నారు. పార్టీల క తీతంగా గ్రామాన్ని అందరి సహాయ సహ కారాలతో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుకుందామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, పంచాయ తీ కార్యదర్శి వసంత, పాలకవర్గ సభ్యులు శిలా సాగరపు నాగేశ్వరరావు, చల్లా లక్ష ౖ ణ్, ఆలేటి రజిత, వీర వెంకటలక్ష్మి ౖ, కూ రాకులమల్లేష్, పల్లెపంగు కృష్ణవేణి, కూ రాకు ఎల్లమ్మ, మండల కాంగ్రెస్ కమిటీ అ ధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నాయకు లు నాగండ్ల వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, గుగులోతు వీరన్న, కిరణ్, రమేష్ తదితరు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త:



ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త ప్ప ని స రి గా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని రూప రైతులను కోరారు .ప్రతి రైతుకు 14 నెంబర్లతో కూడిన విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. దాని ప్రకారంగా రైతులు తమ భూముల వివరాలను ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని కేంద్ర రాష్ట్ర వ్యవసాయం పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని పీఎం కిసాన్ సాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అని రైతు వివరాలు కచ్చితంగా నమోదయి పారదర్శకత పెరుగుతుందని రాయితీలు రుణాలు సంక్షేమ పథకాలు త్వరగా అందుతాయని ఒకే ఐడితో లబ్ధిదారునికి భవిష్యత్తు పథకాల ప్రయోజనాలు సులభంగా స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఆధార్ కార్డు నెంబరు భూమి పాసుపుస్తకం ఆధార్కు లింక్ అయినా ఫోన్ నెంబరు తీసుకొని రైతు వేదికలలో ఉచితంగా సమీపంలోని మీసేవ కేంద్రాలు లో చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా పంచాయతీల కార్యాలయాలలో నమోదు ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు.

# ఆదివాసీల గుండెల్లో "పోలీస్" భరోసా

## - కొమరారంలో ఎస్పీ రోహిత్ రాజు సేవా పథం

## - శాంతిభద్రతలే కాదు.. సామాజిక బాధ్యతలోనూ

## - ఏడ్పులగూడెంలో 100 కుటుంబాలకు చేయూత

## - యువతకు క్రీడా స్ఫూర్తి





ఇల్లందు, జనవరి 22, ప్రభాతవార్త:

తుపాకీ గొట్టం ద్వారానే కాదు, స్నేహపూర్వక హస్తం ద్వారా కూడా మార్పు సాధ్యమని జిల్లా పోలీస్ శాఖ నిరూపిస్తోంది. ఆదివాసీ ప్రజలకు అండగా నిలవడంలో జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు సరికొత్త అధ్యాయాన్ని లి ఖించారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పోలీస్ శాఖ కేవలం కాపలాదారుగా మాత్రమే కాకుండా, ఒక బాధ్యతాయుతమైన భాగస్వామిగా నిలుస్తుందని ఆయన చాటిచెప్పారు. ఒక్క పర్యటన అనేక చౌరవలుగడప గడపకు భరోసా ఖికమ్యూనిటీ కనెక్ట్ఖి పేరుతో మారుమూల గ్రామం ఏడ్పులగూడెంలో ప్రజల మధ్యకు వెళ్లిన ఎస్పీ, వారి కష్టసుఖాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోకూడదనే ఉద్దేశంతో 100 కుటుంబాలకు హెల్మెట్లు పంపిణీ చేసి, నిబంధనలపై అవగాహన కల్పించారు. భావి తరాలకు బాసఅక్షరమే ఆదివాసీల ఆయుధం కావాలని ఆకాంక్షి స్తూ, గిరిజన చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహాన్ని అందించారు. క్రీడలతో యువతకు దారి యువచెడు మార్గాల వైపు మళ్లకుండాఉండేందుకు వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించి, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపారు. సామాజిక రుగ్మతలపై గళంఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే వినాశనాన్ని వివరించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్స్, పోక్సో చట్టాల పట్ల గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా పోలీస్ శాఖ మీకు తోడుగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. సిబ్బంది క్షేమం వసతుల పరిశీలప్రజలకు సేవ చేసే సిబ్బంది సంక్షేమంపై కూడా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. కొమరారం స్టేషన్‌లో నిర్మిస్తున్న అధునాతన పోలీస్ క్వార్టర్స్ పనులను పరిశీలించి, సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. "మా పోలీస్ శాఖ లక్ష ్యం కేవలం నేరాలను అరికట్టడమే కాదు.. మారుమూల ప్రాంతాల్లో వెలుగులు నింపడం, ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థానాలకు చేరుకునేలా తోడ్పాటు అందించడం. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభానుతో పాటు సీఐలు తాటిపాముల. సురేష్, బత్తుల. సత్యనారాయణ, తిరుపతి, ఎస్సై రాజేందర్, రవూఫ్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.